
AKANDA BHOOMI RNI : APTEL/2022/84042
అఖండ భూమి
ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ తెలంగాణ
రాష్ట్రాలలో అఖండ భూమి
తెలుగు దినపత్రికకు జిల్లా
ఇన్చార్జులు నియోజకవర్గం
ఇన్చార్జిలో మండల రిపోర్టర్లు
కావలెను
పూర్తి వివరాలకు సంప్రదించండి

ఫోన్ నెంబర్స్
9440912389,
9490315559
అఖండ భూమి చీఫ్ ఎడిటర్



AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక







సంపుటి : 02 సంచిక : 263, చీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, మంగళవారం 22-10-2024 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## తీవ్రవాద దాడులు ఆపకపోతే తీవ్ర పరిణామాలుంటాయి



పాకిస్తాన్‌కు ఫరూక్ అబ్దుల్లా సీరియస్ వార్నింగ్

జమ్మూ కశ్మీర్ ఎప్పటికీ పాకిస్తాన్‌లా మారదంటూ నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా పేర్కొన్నారు.

జమ్మూ కశ్మీర్ ఎప్పటికీ పాకిస్తాన్‌లా మారదంటూ నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా పేర్కొన్నారు. భారత భూభాగంలో పాకిస్తాన్ చేసే తీవ్రవాద మిగతా 2లో

## ఈ తేదీల్లో ఆ విమానాల్లో ప్రయాణించొద్దు



వారంరోజుల్లో కొన్ని విమానాలకు 100కు పైగా బాంబు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే.

ఈ క్రమంలో తాజాగా ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ ప్రయాణికులను హెచ్చరిస్తూ కీలక ప్రకటన చేశాడు.

వారంరోజుల్లో కొన్ని విమానాలకు 100కు పైగా బాంబు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా ఖలిస్థానీ ఉగ్రవాది మిగతా 2లో

## బాబు, లోకేష్.. ఆడ బిడ్డ విలువ తెలుసా?



ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం పోలీసు వ్యవస్థను కేవలం కక్ష సాధింపునకు మాత్రమే వాడుకుంటోందన్నారు మాజీ మంత్రి ఆర్కే రోజా.

రాష్ట్రంలో మహిళలపై దాడులు పవన్‌కు, లోకేష్‌కు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు.

నగరి: ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం పోలీసు వ్యవస్థను కేవలం కక్ష సాధింపునకు మాత్రమే వాడుకుంటోందన్నారు మాజీ మంత్రి ఆర్కే రోజా. రాష్ట్రంలో మహిళలపై దాడులు పవన్‌కు, లోకేష్‌కు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దిశయాప్‌ను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.మాజీ మంత్రి రోజా తాజాగా మాట్లాడుతూ.. మిగతా 2లో

- ఏపీలోని విజయనగరం జిల్లా గుర్లలో డయేరియా ప్రబలి పలువురు మృతి చెందగా, 100 మందికి పైగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే.
- గుర్ల మృతులకు వ్యక్తిగత ఆర్థిక సాయం ప్రకటించిన పవన్ కళ్యాణ్‌ల
- విజయనగరం జిల్లా గుర్ల గ్రామంలో డయేరియా మరణాలు
- జిల్లా కలెక్టరేట్ లో సమీక్ష నిర్వహించిన పవన్
- విచారణ కోసం సీనియర్ ఐఏఎస్ అధికారి విజయానంద్ నియామకం
- నివేదిక వచ్చాక ప్రభుత్వ పరిహారంపై ప్రకటన ఉంటుందని వెల్లడి

ఏపీలోని విజయనగరం జిల్లా గుర్లలో డయేరియా ప్రబలి పలువురు మృతి చెందగా, 100 మందికి పైగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే.కాగా నేడు గుర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న బాధితులను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పరామర్శించారు. ఘటనకు గల కారణాలపై గ్రామస్తులతో మాట్లాడిన ఆయన.. గుర్ల తాగునీటి పథకాన్ని పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన పవన్ కళ్యాణ్.. మృతుల కుటుంబాలకు వ్యక్తిగతంగా రూ.లక్ష ఆర్థిక సాయం ప్రకటించారు. మిగతా 2లో

## జగన్ ప్యాలెస్‌లపై పెట్టిన దృష్టి..

# ప్రజలపై పెట్టలేదు



## పినిపె శ్రీకాంత్ ను పోలీసులు అరెస్ట్ చేశారు



- దుర్గాప్రసాద్ హత్య కేసులో శ్రీకాంత్ ను అరెస్ట్ చేశారన్న లోకేశ్
- వైసీపీ ప్రభుత్వం హింస సంస్కృతిని పోషించిందని విమర్శ
- శ్రీకాంత్ ను మధురైలో అరెస్ట్ చేసిన ఏపీ పోలీసులు

దళిత యువకుడు దుర్గాప్రసాద్ హత్య కేసులో పినిపె శ్రీకాంత్, వడ్డి ధర్మేశ్ ను పోలీసులు అరెస్ట్ చేశారని ఏపీ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. దుర్గాప్రసాద్ కు వస్తున్న ఆదరణను చూసి ఓర్చుకోలేక హత్య చేశారని ఆయన అన్నారు. వైసీపీ ప్రభుత్వం మిగతా 2లో

## వలంటీర్ హత్య కేసులో మాజీ మంత్రి కొడుకు ప్రమేయ ఉంది




- వలంటీర్ దుర్గాప్రసాద్ హత్య కేసులో వైసీపీ మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడి ప్రమేయం ఉందని మంత్రి వాసంశెట్టి సుభాష్ సంచలన ఆరోపణలు చేశారు.
- ఇవాళ(సోమవారం) రామచంద్రపురంలో మంత్రి సుభాష్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు.

కోనసీమ జిల్లా: వలంటీర్ దుర్గాప్రసాద్ హత్య కేసులో వైసీపీ మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడి ప్రమేయం ఉందని మంత్రి వాసంశెట్టి సుభాష్ సంచలన ఆరోపణలు చేశారు. ఇవాళ(సోమవారం) రామ చంద్ర పురంలో మంత్రి సుభాష్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి సుభాష్ మాట్లాడుతూ.... మిగతా 2లో

## అమరవీరులకు అమిత్ షా నివాళి

### ఉగ్రవాదంపై యుద్ధం ఇంకా ముగియలేదు

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులందరికీ కేంద్ర హోం మంత్రి అమిత్ షా నివాళులు అర్పించారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా ఈ రోజు (సోమవారం) ఢిల్లీలోని పోలీస్ మెమోరియల్ వద్ద ఆయన పూల మాల ఉంచి గౌరవ వందనం సమర్పించారు.



విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులందరికీ కేంద్ర హోం మంత్రి అమిత్ షా నివాళులు అర్పించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా ఈ రోజు (సోమవారం) ఢిల్లీలోని పోలీస్ మెమోరియల్ వద్ద ఆయన పూల మాల ఉంచి మిగతా 2లో

## అక్రమ అరెస్టులు ఆపండి..

# డీజీపీకి కిషన్ రెడ్డి ఫోన్

నిరుద్యోగులు రోడ్డెక్కితే.. దురహంకారంతో అణచివేస్తారా?

జీవో 29పై అనేక అనుమానాలున్నాయి.. వాటిని నివృత్తి చేయాల్సిందే




## పోలీసు అమరవీరుల

# త్యాగాలు మరువలేనివి

### వీరమరణం పొందిన పోలీసుల కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారం

గ్రూప్ -1 మెయిన్స్ పరీక్ష ప్రారంభం.. అభ్యర్థుల కన్నీళ్లు.. సీఎం రేవంత్ ట్వీట్

తెలంగాణ పోలీసులకు సీఎం రేవంత్ రెడ్డి భారీ గుడ్ న్యూస్ చెప్పారు.

వీరమరణం పొందిన పోలీసుల కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారంగా అందిస్తామని ప్రకటించారు.

తెలంగాణలో నేటి నుంచి గ్రూప్-1 మెయిన్స్

వాయిదా వేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరణ

అభ్యర్థులు ఎలాంటి ఆందోళన లేకుండా పరీక్షలు రాయాలన్న రేవంత్ రెడ్డి




తెలంగాణ పోలీసులకు సీఎం రేవంత్ రెడ్డి భారీ గుడ్ న్యూస్ చెప్పారు. వీరమరణం పొందిన పోలీసుల కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారంగా అందిస్తామని ప్రకటించారు. గోషామహల్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడిన సీఎం.. ఈ కీలక ప్రకటన చేశారు. కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ కు కోటి రూపాయలు, ఎస్సై, సీఐలు వీరమరణం పొందితే రూ.1.25 కోట్లు, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ, ఎస్పీలు వీరమరణం పొందితే రూ.1.50 కోట్లు, ఐపీఎస్ లు మరణిస్తే.. పరిహారంగా వారి కుటుంబాలకు రూ.2 కోట్లు ప్రభుత్వం ఇస్తుందని సీఎం తెలిపారు. అలాగే వారి కుటుంబంలో ఒకరికి అర్హతను బట్టి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని చెప్పారు. శాశ్వతంగా అంగవైకల్యం పొందిన అధికారుల మిగతా 2లో

## నిజామాబాద్ ప్రజలకు గుడ్ న్యూస్ తెలిపిన పీసీసీ చీఫ్



తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నిజామాబాద్ జిల్లా విద్యార్థులకు, ప్రజలకు గుడ్ న్యూస్ తెలిపారు.

త్వరలోనే జిల్లాకు మరో వైద్య కళాశాల మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు.

తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నిజామాబాద్ జిల్లా విద్యార్థులకు, ప్రజలకు గుడ్ న్యూస్ తెలిపారు.త్వరలోనే జిల్లాకు మరో వైద్య కళాశాల మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. సోమవారం నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ గా నియమితులైన వేణు మిగతా 2లో

## ప్రజలపై విద్యుత్ చార్జీల భారం

# మోపడం సరికాదు

**రేవంత్,బండి సంజయ్ రహస్య మిత్రులు**

**మేం ఇచ్చిన నినాదం గుర్తుకు ఉందా?**

**రైతుబంధు కావాలా? రాబందు కావాలా? అంటూ ముందే చెప్పామన్న కేటీఆర్**

**ఇప్పుడు రైతుబంధు ఎగిరిపోయి... రాబందుల రెక్కల చప్పుడే మిగిలిందని విమర్శ**

**ఉన్న రూ.10 వేల రైతుబంధు కూడా ఊడగొట్టారని ఆగ్రహం**




విద్యుత్ చార్జీల పెంపు నిర్ణయం రాష్ట్ర అభివృద్ధికి గొడ్డలి పెట్టు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు.ఇవాళ ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. కరెంట్ చార్జీల పెంపు ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా చార్జీల పెంపుతో ఎంఎస్ఎమ్ఈ రంగం కుదేలయ్యే పరిస్థితి తలెత్తే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా ప్రజలకు విద్యుత్ భారం మోపడం సరికాదని పేర్కొన్నారు.చార్జీల పెంపు ప్రతిపాదనను విరమించుకోవాలని ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరి కమిషన్‌ను కోరామని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రం నుంచి పరిశ్రమలు వెళ్లిపోతున్న పరిస్థితి నెలకొందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్‌ను ఒక వ్యాపార వస్తువుగా మాత్రమే చూస్తుందని ఆరోపించారు. 300 యూనిట్లు దాటితే ప్రజలు భయపడే పరిస్థితులు వచ్చాయని ఫైర్ అయ్యారు. తెలంగాణలో ఫాక్స్‌కాన్ పరిశ్రమ విస్తరణపై ఇంకా ఎలాంటి క్లారిటీ రాలేదని అన్నారు. రైతుల మోటర్లకు మీటర్లు మిగతా 2లో

# అమరవీరులకు అమిత్ షా నివాళి

గౌరవ వందనం సమర్పించారు.అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతో మంది పోలీసులు, భద్రతా దళాలు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని, వారందరి బలిదానం వల్లే దేశం ఇప్పటికీ సురక్షితంగా ఉందని అన్నారు. దేశ రక్షణలో, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణాలకు తెగించి పోరాడి అమరవీరులైన పోలీసుల సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. వారందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అమిత్ షా పేర్కొన్నారు. కాగా.. అమిత్ షాతోపాటు కేంద్ర హోం సహాయక శాఖ మంత్రి బండి సంజయ్, ఇతరులు అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.దేశంలో ఉగ్రవాదాన్ని తుడిచిపెట్టాలనే లక్ష్యంతో ఎన్డీయే ప్రభుత్వం పనిచేస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. సోమవారం ఉదయం ఢిల్లీలో జరిగిన పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో భాగంగా.. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులకు అమిత్ షా నివాళులర్పించారు.అనంతరం అమిత్ షా మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల కార్యకలాపాలను అణచివేయడానికి భారత బలగాలు గత పదేళ్లుగా శాయశక్తులా కృషి చేస్తున్నాయని.. అయినప్పటికీ ఉగ్రవాదంపై యుద్ధం ఇంకా ముగియలేదని తెలిపారు.2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే తమ లక్ష్యమన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు దేశాన్ని రక్షించడానికి 36,468 మంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారని, వారి త్యాగాల వల్లే దేశం సురక్షితంగా ఉందని అన్నారు. గత ఏడాది కాలంలో దాదాపు 216 మంది పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. వీరి త్యాగాలను దేశం ఎప్పటికీ మరిచిపోదన్నారు. 'మా పదేళ్ల పాలనలో జమ్ము కశ్మీర్, వామపక్ష అతివాద ప్రభావిత ప్రాంతాల్లో శాంతి నెలకొంది. అయినా మా పోరాటాన్ని ఆపం. కశ్మీర్‌లో మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలు, మతపరమైన ఉద్రిక్తతలను సృష్టించే కుట్రలు, చొరబాట్లకు పాల్పడుతున్న ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పోరాడుతూనే ఉంటాము" అని షా అన్నారు.కాగా 1959లో లడఖ్‌లో చైనా సైనికులు జరిపిన ఆకస్మిక దాడిలో మరణించిన పోలీసులు, ఇతర అధికారుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

## తీవ్రవాద దాడులు ఆపకపోతే తీవ్ర పరిణామాలుంటాయి

కార్యకలాపాలను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు.జమ్మూ కశ్మీర్‌లోని గాందర్‌బల్ ప్రాంతంలో సోమవారం తెల్లవారుజామున) హఠాత్తుగా తీవ్రవాదుల దాడి చేసి ఏడుగురిని పొట్టన పెట్టుకున్న ఘటనపై స్పందిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ షేర్ చేశారు."నేను పాకిస్తాన్ ప్రభుత్వానికి ఒక్కటే చెప్పాలనుకుంటున్నాను. భారత్‌తో సత్సంబంధాలు కావాలని పాకిస్తాన్ కోరుకుంటుంటే ఇలాంటి తీవ్రవాద చర్యలకు వాళ్లు చరమగీతం పాడాలి. కాశ్మీర్ ఎప్పటికీ పాకిస్తాన్‌గా మారదు. మమ్మల్ని గౌరవంగా బతకనివ్వండి. ఈ దాడి చాలా బాధాకరం. పేదలైన వలస కార్మికులు, ఓ డాక్టర్ ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి దాడులతో తీవ్రవాదులకు ఉపయోగం ఏంటి..? ఒకవేళ ఇక్కడ మరో పాకిస్తాన్‌ని సృష్టించాలని వాళ్లనుకుంటే మేం ఎట్టిపరిస్థితుల్లోనూ అది జరగనివ్వం. పాకిస్తాన్ ఇలాంటి దుశ్చర్యలను ఆపకుంటే చాలా కఠిన పరిణామాలను ఎదుర్కోవలసి ఉంటుంది. 75 ఏళ్లలో ఇక్కడ పాకిస్తాన్‌ని నిర్మించలేకపోయారు. అలాంటిది ఇప్పుడెలా సాధ్యమవుతుంది.? తీవ్రవాదుల ద్వారా మా దేశంలోని అమాయకులను చంపుతుంటే భారత్‌తో శాంతి చర్చలు ఎలా జరుపుతారు" అని ఫరూక్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.ఇదిలా ఉంటే ఇద్దరు టెర్రరిస్టులు కాల్పులకు తెగబడడంతో ఇద్దరు కార్మికులు స్పాట్‌లో మరణించగా.. ఓ డాక్టర్‌తో పాటు మరో నలుగురు కార్మికులు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మరణించారు.

# ఈ తేదీల్లో ఆ విమానాల్లో ప్రయాణించొద్దు

గురుపత్వంత్ సింగ్ పన్నూ ప్రయాణికులను హెచ్చరిస్తూ కీలక ప్రకటన చేశాడు.సిఖ్స్ ఫర్ జస్టిస్ ఫౌండర్ గా ఉన్న పన్నూ.. నవంబర్ 1 నుంచి 19 తేదీల మధ్య ఎయిర్ ఇండియా విమానాల్లో ప్రయాణించవద్దని హెచ్చరించాడు. సిక్కు 40వ వార్షికోత్సవం సందర్భంగా ఆయా తేదీల్లో ఎయిర్ ఇండియాకు చెందిన విమానాలపై దాడి జరగవచ్చని, ఇది మారణహోమం కావొచ్చని తెలిపాడు. గతేడాది కూడా పన్నూ ఇలాంటి హెచ్చరికే చేశాడు.ఇప్పటి వరకూ విస్తారా, ఎయిర్ ఇండియా, ఇండిగో, ఆకాశ ఎయిర్, స్పైస్ జెట్ వంటి విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. తాజాగా పన్నూ చేసిన హెచ్చరిక మళ్లీ కలకలం రేపింది. గతేడాది నవంబర్ లో కూడా పన్నూ ఇలాంటి హెచ్చరిక చేస్తూ ఒక వీడియో విడుదల చేశాడు. నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ అతనిపై చట్టవిరుద్ధ కార్యకలాపాల కింద కేసు నమోదు చేసింది. గతేడాది డిసెంబర్లో తనను హతమార్చేందుకు కుట్ర జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశాడు. అంతేకాదు.. ఈ ఏడాది జనవరి 26న పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ గౌరవ్ యాదవ్‌లను చంపేస్తానని బెదిరించాడు. గ్యాంగ్ స్టర్లంతా పంజాబ్ సీఎంపై దాడి చేయాలని పిలుపునిచ్చాడు.

## వలంటీర్ హత్య కేసులో మాజీ మంత్రి కొడుకు ప్రమేయ ఉంది

హత్య జరిగిన తర్వాత బాధితుడు ఇంటికి విశ్వరూప్ వెళ్లారని అన్నారు. కేసు పెట్టకుండా ఉండేందుకు 2 ఎకరాలు ఇస్తానని చెప్పారని అన్నారు. ఆ కేసు దర్యాప్తు ముందుకు వెళ్లకుండా తన మంత్రి పదవిని విశ్వరూప్ అడ్డం పెట్టుకున్నారని మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆరోపించారు.హత్యకు గురైన వలంటీర్‌కు విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్‌తో అనుబంధం ఉందని అన్నారు. అందుకే తన కొడుకుకి శ్రీకాంత్ పేరు కూడా పెట్టుకున్నారని ఆరోపించారు. వైసీపీ ఓడిపోయిన తర్వాత బాధితుల్లో ధైర్యం వచ్చి తన దగ్గరికి వచ్చారని తెలిపారు. ఈ కేసు విషయంలో న్యాయం చేయాలని కోరారు. బాధితురాలిని పోలీసు ఉన్నతాధికారుల వద్దకు తీసుకు వెళ్లానని అన్నారు. విచారణ చేయించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.కాగా.. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రెండున్నరేళ్ల క్రితం హత్యకు గురైన వలంటీర్ , దళిత యువకుడు జనుపల్లి దుర్గాప్రసాద్ హత్య కేసు ను పోలీసులు ఛేధించారు. ఈ కేసులో వైసీపీ నేత, మాజీ మంత్రి విశ్వరూప్ కుమారుడు పినిపే శ్రీకాంత్ తో పాటు పలువురు హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. అయితే వైసీపీ ప్రభుత్వంలో మృతిడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ కేసులో ఎలాంటి పురోగతి లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసులు కేసు విచారణ చేశారు. రమేష్ అనే వ్యక్తిని పోలీసులు విచారణ చేయగా హత్య కేసులో పినిపే శ్రీకాంత్ ప్రధాన నిందితుడుగా గుర్తించారు. దీంతో తమిళనాడులోని మధురైలో తలదాచుకున్న శ్రీకాంత్‌ను పోలీసులు అరెస్టు చేశారు. మధురైలో పినిపే శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు అక్కడి న్యాయమూర్తి ముందు హాజరుపరిచి ట్రాన్సిట్ వారెంట్‌పై ఏపీకి తరలించారు.

## నిజామాబాద్ ప్రజలకు గుడ్ న్యూస్ తెలిపిన పీసీసీ చీఫ్

బాధ్యతలు స్వీకరించే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అంటేనే బడుగు బలహీన వర్గాల పార్టీ అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం తప్పక నెరవేర్చుతుందని హామీ ఇచ్చారు. గ్రూప్ 1 అభ్యర్థులను బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు తమ రాజకీయ లబ్ధి కోసం రెచ్చగొట్టాయని తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రజలకు, విద్యార్థులకు ఓ మంచి విషయం ప్రకటిస్తున్నాను అని తెలిపిన పీసీసీ చీఫ్.. త్వరలోనే మరొక వైద్య కళాశాలను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ప్రజలకు నాణ్యమయిన వైద్యం అందటంతోపాటు, జిల్లా నుండి ఎంతో మంది డాక్టర్లుగా ఎదిగి, జిల్లాకు మంచి పేరు తెస్తారని పేర్కొన్నారు. అలాగే నిజామాబాద్ నుండి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు, బహుమతులు అందుకునేలా క్రీడాకారుల ప్రాక్టీస్ కోసం పట్టణంలో అన్ని వసతులతో కూడిన అత్యంత అధునాతన క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# బాబు, లోకేష్.. ఆడ బిడ్డ విలువ తెలుసా?

'కూటమి పాలనలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయి. చంద్రబాబు ప్రభుత్వం పోలీసు వ్యవస్థను కేవలం కక్ష సాధింపునకు మాత్రమే వాడుకుంటోంది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం కనీస భరోసా ఇవ్వలేకపోతోంది. చంద్రబాబు అసమర్థత వల్లే అఘాయిత్యాలు జరుగుతున్నాయి. మహిళలపై దాడులు జరుగుతుంటే హోంమంత్రి అనిత వెటకారంగా మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో మహిళలపై దాడులు పవన్‌కు, లోకేష్‌కు కనిపించడం లేదా?. వైఎస్సార్‌సీపీ హయాంలో దిశ యాప్ తీసుకొచ్చాం. దిశ యాప్ ద్వారా ఎందరో అభాగ్యులకు న్యాయం జరిగింది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దిశయాప్‌ను వెంటనే పునరుద్ధరించాలి. ఈ ప్రభుత్వంలో ఉన్న పెద్దలు న్యాయం ఎందుకు చేయడం లేదు. రాష్ట్రంలో ఉన్మాదులు, నేరస్తులు పెట్రేగిపోతున్నారు. గుంటూరులో నవీన్ అనే వ్యక్తి పెమ్మసాని అనుచరుడు అమ్మాయిపై దాడి చేస్తే కనీసం పట్టించుకోలేదు. హోం మంత్రి , డిప్యూటీ సీఎం ఏం చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు చెప్పేది చేతల్లో శూన్యం. మీ చేతగానితనం వల్ల విజయవాడ వరదల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. 74 మందికి పైగా ఆడపిల్లలపై అత్యాచారాలు, హత్యలు జరిగాయి. బద్వేలులో మహిళను హత్య చేస్తే సీఎం చంద్రబాబు పట్టించుకోలేదు. స్పెషల్ ఫ్లైట్‌లో హైదరాబాద్ వెళ్లి అన్‌స్టాపబుల్ షోలో పాల్గొన్నారు. ప్రజలు అందరూ కష్టాల్లో ఉన్నారు.. చంద్రబాబు రియాలిటీ షోలో సంతోషంగా ఉన్నారు. ఇంత మంది మహిళలపై అత్యాచారం రాష్ట్రంలో జరుగుతుంటే షూటింగ్‌లో పవన్ బిజీగా ఉన్నారు. ఇందుకేనా మీకు ఓట్లు వేసింది పవన్ అని అడుగుతున్నాను.మదనపల్లిలో ఫైల్స్ కాలిపోతే స్పెషల్ విమానంలో పంపిస్తారు. కేబినెట్‌లో మహిళా భద్రత గురించి ఏ రోజైనా చర్చించారా?. దిశ చట్టం, మహిళ పోలీస్ స్టేషన్‌లు గత ప్రభుత్వంలో ఏర్పాటు చేస్తే వాటిని నిర్వీర్యం చేశారు.

# పినిపె శ్రీకాంత్ ను పోలీసులు అరెస్ట్ చేశారు

హింస సంస్కృతిని పెంచి పోషించిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతో దుర్గాప్రసాద్ కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేసిందని చెప్పారు. కోనసీమ జిల్లా అయినవిల్లిలో 2022 జూన్ 6న దుర్గాప్రసాద్ ను హత్య చేశారు. ఈ కేసుకు సంబంధించి వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ వడ్డి ధర్మేశ్ ను గత నెల 18న అరెస్ట్ చేశారు. ఈరోజు శ్రీకాంత్ ను తమిళనాడులోని మధురైలో అదుపులోకి తీసుకున్నారు. ట్రాన్సిట్ వారెంట్ పై ఆయనను ఏపీకి తీసుకొస్తున్నారు. శ్రీకాంత్ మాజీ మంత్రి పినిపె విశ్వరూప్ కుమారుడు అనే సంగతి తెలిసిందే. మరోవైపు, ఈ కేసులో మరో నలుగురు నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# జగన్ ప్యాలెస్‌లపై పెట్టిన దృష్టి.. ప్రజలపై పెట్టలేదు



గుర్లకు తాగునీరు అందించే చంపావతి నీరు కలుషితం అయిన విషయాన్ని ప్రాథమికంగా నిర్ధారించామని, ఈ ఘటనపై సీనియర్ ఐఏఎస్ అధికారి విజయానంద్ ను విచారణకు నియమించామని పేర్కొన్నారు. విచారణ అనంతరం ప్రభుత్వం తరపున పరిహారం అందిస్తామని తెలియజేశారు. మృతుల కుటుంబాలకు తాను వ్యక్తిగతంగా రూ. లక్ష ఆర్థిక సాయం అందిస్తున్నట్టు ఈ సందర్భంగా పవన్ ప్రకటించారు.మాజీ సీఎం జగన్ ప్యాలెస్‌లపై పెట్టిన దృష్టి.. ప్రజలపై పెట్టలేదని డిప్యూటీ సీఎం వపన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ ఆయన విజయనగరం జిల్లాలోని గుర్ల మండల పరిధిలో గల ఎస్ఎస్ఆర్ పేటలో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో డయేరియాతో చికిత్స పొందుతున్న బాధితులను ఆయన పరామర్శించారు. అనంతరం పారిశుద్ధ్యం, మంచి నీటి సరఫరాపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. డయేరియాకు గల కారణాలు, వ్యాధి తీవ్రతను అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ.500 కోట్ల ప్రజాధనంతో రుషికొండలో విలాసవంతమైన భవనాలు కట్టారని.. మారుమూల గ్రామాల్లో మంచినీటి సరఫరాను ఏ మాత్రం పట్టించుకోలేదని ఆరోపించారు.ముఖ్యంగా 15 ఆర్థిక సంఘం నిధులను పూర్తిగా పక్కదారి పట్టించి దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. నిధుల విషయంలో గ్రామం పంచాయతీలకు నిధులను విడుదల చేసిన పాపాన పోలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ఒక్కొక్కటిగా సరిదిద్దుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు సాయం చేసే విషయంలో తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తామని స్పష్టం చేశారు. జగన్ తన ప్యాలస్‌లపై పెట్టిన దృష్టి కూడా ప్రజలపై పెట్టలేదని ఆక్షేపించారు.ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విజయవనగరం జిల్లా గుర్ల గ్రామంలో పర్యటిస్తున్నారు.ఈ గ్రామంలో అతిసార బారిన పడిన బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా పేట పంపు హౌస్ వద్దకు వెళ్లిన ఆయన నీటి నాణ్యతపరిశీలించారు. ప్రస్తుతం ఆయన పర్యటన కొనసాగుతోంది.కాగా గుర్ల గ్రామంలో నీటి కాలుష్యం కారణంగా అతిసార ప్రబలి పలువులు గ్రామస్తులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందారని, పలువురికి చికిత్స అందుతోందని వైద్యారోగ్య శాఖ వెల్లడించింది. దీంతో గ్రామంలోని బాధితులను పరామర్శించాలని పవన్ కల్యాణ్ నిర్ణయించుకున్నారు. ఈ మేరకు ఆయన మంగళగిరి నుంచి గుర్ల గ్రామాలకు వెళ్లారు.మరోవైపు గుర్ల ఘటనపై రాజకీయ దుమారం చెలరేగింది. ప్రభుత్వ వైఫల్యం వల్లే గుర్లలో అతిసారం ప్రబలిందని వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నారు. అంతేకాదు 11 మంది చనిపోయారని ఆరోపణలు చేస్తున్నారు. అటు ఒకరే చనిపోయారని వైద్య శాఖ వెల్లడించిందని టీడీపీ నేతలు అంటున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ, టీడీపీ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. వీటన్నింటిని పట్టించుకోకుండా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుర్ల గ్రామంలో పర్యటిస్తున్నారు.విజయనగరం జిల్లా గుర్ల గ్రామంలో డయేరియా మరణాలు నమోదైన నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇవాళ గుర్ల గ్రామంలో పర్యటించారు. విజయనగరం జిల్లా కలెక్టరేట్ లో అధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో డయేరియా వ్యాప్తిపై విచారణకు సీనియర్ ఐఏఎస్ అధికారి విజయానంద్ ను నియమించినట్టు వెల్లడించారు. విచారణ తర్వాత ప్రభుత్వం నుంచి పరిహారం ప్రకటిస్తామని తెలిపారు. తన తరఫున మృతుల కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున ప్రకటిస్తున్నానని వివరించారు. గుర్ల గ్రామానికి వెళ్లే చంపావతి నీరు కలుషితమైందని వెల్లడించారు. గత ప్రభుత్వ తప్పిదాలు తమకు వారసత్వంగా వచ్చాయని అన్నారు. గత ప్రభుత్వం కనీసం మంచి నీరు అందించలేకపోయిందని విమర్శించారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

ర్యాంకును బట్టి రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లిస్తామని సీఎం స్పష్టం చేశారు.గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష జరుగుతుందో లేదోనన్న సందిగ్ధంపై సుప్రీం తీర్పుతో క్లారిటీ వచ్చింది. పరీక్షను చివరి నిమిషంలో వాయిదా వేయడం కుదరదని, ఈ విషయంలో జోక్యం చేసుకోలేమన్న సుప్రీం..ఫలితాలు వచ్చేలోగా తుది తీర్పు ఇవ్వాలని తెలంగాణ హై కోర్టును ఆదేశించింది. సుప్రీం తీర్పుతో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట దక్కింది. పరీక్షలు యథావిధంగా జరగనున్నాయి. మధ్యాహ్నం 2 గంటలకు పరీక్ష ప్రారంభమవ్వగా.. అభ్యర్థుల్ని 1.30 గంటల వరకే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. ఒక్క నిమిషం లేటుగా వచ్చిన అభ్యర్థుల్ని గేటు బయటే ఆపివేయడంతో.. అభ్యర్థులు కన్నీటి పర్యంతమయ్యారు. చాలా కష్టపడి చదివాం సర్.. ప్లీజ్ గేట్లు తీయండి అని అభ్యర్థులు రోధిస్తున్న వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. బేగంపేటలో పరీక్షకు ఆలస్యంగా వచ్చిన అభ్యర్థినిని లోపలికి అనుమతించకపోవడంతో గోడదూకగా.. పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు.గ్రూప్ -1 పరీక్షలు రాసే అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ లో ట్వీట్ చేశారు. అభ్యర్థులు ఎలాంటి ఆందోళన ెందకుండా.. పూర్తి ఏకాగ్రతతో పరీక్షలు రాయాలని సూచించారు. ఈ పరీక్షల్లో విజయం సాధించి.. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.కాగా.. రాష్ట్రంలో 563 పోస్టుల భర్తీకి నేటి నుంచి ఈ నెల 27వ తేదీ వరకూ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లలో 46 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు జరగనుండగా.. 31,383 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద %దీమీూ% 163 సెక్షన్ విధించారు.రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణాలు విడిచిన పోలీసు అమరవీరులకు సోమవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు.వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా గోషామహల్ పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్యాగానికి, సేవకు ప్రతీక పోలీసులని, కర్తవ్యాన్ని నిర్వర్తించడంతో పాటు సమాజానికి తోడ్పాటు అందించడంలో పోలీసులు ముందుంటారని, వారి సేవలు మరువలేనివని కొనియాడారు.కేఎస్ వ్యాస్, పరదేశి నాయుడు, ఉమేష్ చంద్ర వంటి అధికారుల ఎందరో త్యాగాలు చిరస్మరణీయమన్నారు. ఉద్యోగ, ఉపాధి కల్పనలో శాంతిభద్రతలే కీలకమని, అలాంటి అతి ముఖ్యమైన శాంతిభద్రతలను పోలీసు వ్యవస్థ కాపాడుతోందని అభినందించారు. సైబర్ క్రైం ఛేదనలో తెలంగాణ విధానాన్ని కేంద్రం కూడా మెచ్చుకుందని గుర్తు చేశారు.రాష్ట్రంలో క్రైం రేటును నియంత్రించేందుకు ప్రభుత్వం కూడా అనేక చర్యలు తీసుకుంటోందని, గంజాయి, డ్రగ్స్ కట్టడికి టీజీ నార్కోటిక్ బ్యూరో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం పోలీసులకు కీలక సూచనలిచ్చిన సీఎం రేవంత్ రెడ్డి.. నేరాలకు పాల్పడే వారిని శిక్షించడానికి పోలీసులు సిద్ధంగా ఉండాలని, పండుగల నిర్వహణలో శాంతిభద్రతలను కాపాడడంలో అలసత్వం వహించవద్దని కోరారు.తెలంగాణలో నేటి నుంచి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్షలు వాయిదా వేయాలన్న పిటిషన్లను సుప్రీంకోర్టు తోసిపుచ్చడంతో, పరీక్షలు ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రారంభం అయ్యాయి. ఈ నేపథ్యంలో, సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఇవాళ్టి నుంచి జరుగుతున్న గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులకు నా శుభాకాంక్షలు అంటూ ట్వీట్ చేశారు. ఎటువంటి ఆందోళన చెందకుండా పూర్తి ఏకాగ్రతతో పరీక్షలు రాయండి అని సూచించారు. ఈ పరీక్షల్లో మీరు విజయం సాధించి తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని రేవంత్ రెడ్డి తన ట్వీట్ లో పేర్కొన్నారు.పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర పోలీసులపై వరాల జల్లు కురిపించారు. వీరమరణం పొందిన పోలీసుల కుటుంబాలకు రూ.1కోటి నష్టపరిహారంగా ఇస్తామని ప్రకటించారు. గోషామహల్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించిన తర్వాత రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా అమరవీరుల ఫ్యామిలీలకు ఇచ్చే నష్టపరిహారంపై కీలక ప్రకటన చేశారు. కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ వీరమరణం పొందితే కోటి రూపాయలు.. అదే ఎస్ఐ, సీఐ స్థాయి అధికారికి రూ. 1.25 కోట్లు ఇస్తామన్నారు. ఇక డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ, ఎస్పీలు వీరమరణం పొందితే రూ. 1.50కోట్లు, ఐపీఎస్‌లకు రూ.2కోట్లు పరిహారంగా ఇస్తామని తెలిపారు. అంతేగాక వారి కుటుంబంలో అర్హతను బట్టి గవర్నమెంట్ జాబ్ కూడా ఇస్తామన్నారు. అలాగే శాశ్వత అంగవైకల్యం పొందిన అధికారుల ర్యాంకు ఆధారంగా రూ.50లక్షల వరకు నష్టపరిహారం ఇస్తామని వెల్లడించారు. పోలీసుల సంక్షేమానికి ఏటా రూ. 20 కోట్లు కేటాయించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గోషామహల్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అమరులైన పోలీసులకు సీఎం రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. పోలీసులు నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. " వీర మరణం పొందిన పోలీసులకు ప్రభుత్వం తరఫున రూ. కోటి పరిహారం అందిస్తాం. కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్‌కు వర్తిసుంది. అదేవిధంగా ఎస్, సీఐలు విధి నిర్వహణలో మరణిస్తే.. 1. 25 కోట్ల పరిహారం అందిస్తాం. డీఎస్పీ, ఏఎస్పీ, ఎస్పీలకు రూ. 1.5 కోట్లు, ఐసీఎస్ కుటుంబాలకు రూ. 2 కోట్ల పరిహారం అందిస్తాం. డ్రగ్స్ నివారణపై ఫోకస్ పెట్టాం. గంజాయి, డ్రగ్స్ కట్టడికి టీజీ న్యాబ్ ఏర్పాటు చేశాం. 140 కోట్ల దేశ జనాభా ప్రశాంతంగా ఉంటున్నారంటే.. అందుకు పోలీసులే కారణం. రాష్ట్రం అభివృద్ధి పదం వైపు నడవాలంటే పోలీసులు కీలకం. నిరుద్యోగుల సమస్య, శాంతి భద్రత లేని రాష్ట్రం ఉంటే పెట్టుబడులు రావు. రాష్ట్రం అభివృద్ధికి పోలీసుల నిరంతరం శ్రమిస్తున్నందుకు పోలీసులు అభినందనలు. అమరులైన పోలీస్ అధికారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుంది. తీవ్రవాదులు మావోయిస్టుల చేతిలో మరణించిన అధికారులను స్మరించుకోవటం అందరికి స్ఫూర్తిదాయకం. సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. డ్రగ్స్ మహమ్మారి యువతపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పంజాబ్ రాష్టంలో డగ్స్ వినియోగం పెరిగిపోయింది. తెలంగాణ రాష్టంలో డగ్స్‌ను పూర్తిగా కంట్రోల్ చేసేందుకు %ు+చీూదీ%ను ఏర్పాటు చేశాం. దేశానికే తెలంగాణ రాష్టం ఆదర్శంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తున్నాం. మందిరాల మీద, మజీద్‌ల మీద దాడులు చేసే వారిపై కఠినంగా వ్యవహారిస్తాం. ఇటీవల ముత్యాలమ్మ గుడిపై దాడి చేసిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటాం. శాంతి భద్రతలు తమ చేతిల్లోకి తీసుకునే వారి పట్ల కఠినంగా ఉండాలి. వివిధ పండుగలు ప్రశాంతంగా జరుకోవడంలో పోలీస్ సేవలు మరచిపోలేము. జీతం కోసం పోలీస్ సిబ్బంది పనిచేయడం లేదు.. బాధ్యతయుతంగా భావించి పోలీసులు 'సేవలు అందిస్తున్నారు' అని అన్నారు.

# ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపడం సరికాదు

పెట్టాలనే ఆలోచనను వ్యతిరేకిస్తున్నారో.. లేదో ప్రభుత్వం ఇప్పటి వరకు స్పష్టం చేయలేదని అన్నారు. విద్యుత్ కోతలపై రాష్ట్ర వ్యాప్తంగా అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయని ఆక్షేపించారు. టారిఫ్ పెంచుకోవాలని ప్రతిపాదనలు వచ్చినా ఆనాడు సీఎంగా ఉన్న కేసీఆర్ అందుకు ఒప్పుకోలేదని గుర్తు చేశారు. అదేవిధంగా పరిశ్రమలు అన్నింటినీ ఒకే కేటగిరి కింద పెట్టడం సరికాదని అన్నారుప్రభుత్వం మూర?పు వైఖరితో ఆందోళనలో గ్రూప్-1 అభ్యర్థులు ఉన్నారని ఆరోపించారు. ఇప్పటి వరకు అభ్యర్థులు అంతా తెలుగు అకాడమీ పుస్తకాలు చదువుకుని ప్రిపేర్ అయ్యారని అన్నారు. బలహీనవర్గాలను ఈ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని పేర్కొన్నారు. జీవో నెం.29పై బీఆర్ఎస్ తరపున న్యాయ పోరాటం చేస్తామని అన్నారు. జీవో నెం.55 ప్రకారం గ్రూప్-1 అభ్యర్థులకు న్యాయం జరుగుతుందని కేటీఆర్ తెలిపారు.రైతుబంధు కావాలా? రాబందు కావాలా? అంటూ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ ఇచ్చిన నినాదం గుర్తుకు ఉందా? అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్వీట్ చేశారు. 'ఖరీఫ్ భరోసా బోల్తా' అంటూ పత్రికలో వచ్చిన కథనాన్ని కేటీఆర్ జత చేస్తూ ట్వీట్ చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతుబంధు ఎగిరిపోయింది... రాబందుల రెక్కల చప్పుడే మిగిలిందని పేర్కొన్నారు. నమ్మి నానబోస్తే పుచ్చి బుర్రలైనట్లుగా పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని ఊదరగొట్టి ఉన్న పదివేల రూపాయలు కూడా ఊడగొట్టారని విమర్శించారు. పంట పెట్టుబడి ఎగ్గొట్టడం అంటే అన్నదాత వెన్ను విరవడమేనని మండిపడ్డారు. రైతు ద్రోహి కాంగ్రెస్.. చరిత్ర నిండా అనేక రుజువులు ఉన్నాయని... ఇప్పుడు మరో రుజువు కనిపిస్తోందని తెలిపారు. సీఎం రేవంత్,బండి సంజయ్‌లు రహస్య మిత్రులని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సోమవారం(అక్టోబర్ 21)మీడియాతో మాట్లాడారు. రేవంత్ కుర్చీ పోతుంటే బండి సంజయ్‌కి బాధ ఎందుకని ప్రశ్నించారు. కాంగ్రెస్,బీజేపీ రహస్య ఒప్పందాలు ఖచ్చితంగా బయటకు వస్తాయన్నారు.'రాహుల్ గాంధీ అశోక్ నగర్‌కు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వ వార్షికోత్సవం జరుపుకోవాలి. ముత్యాలమ్మ గుడిపై దాడిని నేను ఖండిస్తే తప్పేంటి? నేను ట్వీట్ చేసినందుకు నాకు సైబర్ క్రైమ్ వాళ్ళు నాకు లేఖ పంపారు. రేవంత్ లాంటి దగుల్బాజీ ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేదు.ఉద్యోగాల కల్పనపై సీఎం రేవంత్ అబద్దాలు చెప్పున్నాడు.మూసీ విషయంలో బీఆర్ఎస్ కంటే ఎక్కువ ప్రశ్నించాల్సింది జర్నలిస్టులు. లక్షన్నర కోట్లు మూసీలో పోద్దామంటే చూస్తూ ఊరుకుందామా? లక్షన్నర కోట్లు జేబులో వేసుకుంటామంటే ఊరుకుంటామా? జర్నలిస్టులపై బీఆర్ఎస్‌కు ఎనలేని గౌరవం ఉంది. ఎన్నడూ నేను అవమానించలేదు.ఉద్యమంలో మాకంటే ఎక్కువ జర్నలిస్టుల పాత్ర ఉంది'అని కేటీఆర్ పేర్కొన్నారు.'గ్రూప్ వన్‌పై హైకోర్టు నిర్ణయం తీసుకునే వరకు ఫలితాలు వెల్లడించవద్దన్న సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం.రిట్ పిటిషన్‌పై వేగంగా వాదనలు విని నిర్ణయం తీసుకోమని సుప్రీం హైకోర్టుకు చెప్పింది.జీవో 29కు వ్యతిరేకంగా హైకోర్టులో అభ్యర్థుల తరుపున కొట్లాడుతాం.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చిందే నిరుద్యోగులు.స్థానికుల కోసం కేసీఆర్ 95శాతం రిజర్వేషన్లు తీసుకొచ్చారు.తెలుగు అకాడమీ పుస్తకాలు ప్రమాణికం కాదనటనం అన్యాయం. జీవో 29 వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లకు విఘాతం కలుగుతుంది. గ్రూప్ - 1 అభ్యర్థుల తరుపున సుప్రీంకోర్టులో కేసు వేసిందే బీఆర్ఎస్.కపిల్ సిబల్ లాంటి ప్రముఖ న్యాయవాదిని నియమించాం'అని కేటీఆర్ తెలిపారు.

# అక్రమ అరెస్టులు ఆపండి.. డీజీపీకి కిషన్ రెడ్డి ఫోన్

సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ ఆలయంలో విగ్రహం ధ్వంసంకు వ్యతిరేకంగా హిందూ సంఘాలు ఇచ్చిన బంద్ సందర్భంగా జరిగిన అరెస్టులపై కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి డీజీపీ జితేందర్ కు ఫోన్ చేశారు.ఈ బంద్ సందర్భంగా బీజేపీ, బీజేపీ యువమోర్చా, ఆర్ఎస్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు. ముత్యాలమ్మ విగ్రహాన్ని కొంతమంది అసాంఘిక శక్తులు ధ్వంసం చేసిన సంఘటనలో నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేస్తే అక్రమంగా అరెస్టు చేస్తున్నారని ఈ అరెస్టులను ఆయన ఖండించారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డీజీపీని కిషన్ రెడ్డి కోరారు. కాగా ఈ నెల 14న కుమ్మరిగూడలోని ఆలయంలోకి అక్రమంగా చొరబడిన ముంబయికి చెందిన వ్యక్తి (30) అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేశారు. ఈ ఘటనకు వ్యతిరేకంగా శనివారం హిందూ సంఘాలు చేపట్టిన బంద్ లో ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ క్రమంలో పోలీసులు లాఠీ చార్జి చేయగా ఆరుగురు గాయపడ్డారు. రాష్ట్రంలో నియామక పరీక్షలును కూడా సరిగా నిర్వహించలేని అసమర్థ ప్రభుత్వం ఉందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యుక్షుడు జి.కిషన్‌రెడ్డి మండిపడ్డారు. గ్రూప్%-%1 పరీక్షల రీషెడ్యూల్ కోరుతూ అభ్యర్థులు రోడ్డెక్కితే వారిపై లాఠీలు ఝులిపించి, దురహంకారంతో అణచివేయాలని చూడటం దారుణమని వ్యాఖ్యానించారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. "గ్రూప్%-%1 ఉద్యోగాల ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు ఒకే తరహా నిబంధనలుండాలి. ఆ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఒకే హాల్‌టికెట్ ఉండాలి.కానీ టీజీపీఎస్సీ రెండుసార్లు జారీ చేయడం ఏమిటి? పరీక్షలన్నీ హైదరాబాద్ పరిసరాల్లోనే నిర్వహించడానికి కారణాలు ఏమిటి? ఇలా ఒకేచోట పరీక్షల నిర్వహణపై పలు అనుమానాలు వస్తున్నాయి. గ్రూప్%-%1 మెయిన్స్‌కు అభ్యర్థుల ఎంపికలో అమలు చేసిన జీవో 29 విషయంలో అభ్యర్థులకు అనేక అనుమానాలు ఉన్నాయి. ఇందులో ఎలాంటి దాపరికం లేకపోతే స్పష్టత ఎందుకు ఇవ్వడం లేదు?"అని కిషన్‌రెడ్డి నిలదీశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో కలసి అశోక్‌నగర్‌లో నిరుద్యోగులతో మాట్లాడిన మాటలేమిటి? ఇప్పుడు చేస్తున్న పనులేమిటి? ఒక్కసారి గుర్తు తెచ్చుకోవాలని సీఎం రేవంత్‌కు సూచించారు.

### హామీల నుంచి ప్రజల దృష్టి మళ్లించే యత్నాలు

న్యాయం కావాలని రోడ్డెక్కిన నిరుద్యోగులపై లాఠీచార్జి చేయడం, నిరసనలను అణచివేసే ప్రయుత్నం చేయడం, అరెస్టులకు దిగడం దారుణమని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయకుండా పేదల ఇళ్లను కూల్చివేస్తూ కాలం గడిపే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. హామీలు అమలు చేసే సత్తా, శక్తి, లేకనే.. కొత్త సమస్యలు సృష్టించి ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. సీఎం రేవంత్ పూర్తిగా హిందూ వ్యతిరేక వైఖరి అవలంబిస్తున్నారని ఆరోపించారు.వినాయక చవితి, బోనాలు, దేవీ నవరాత్రుల సందర్భంగా అనేక మందిపై కేసులు పెట్టించారని.. డీజే సౌండ్ పెట్టారంటూ మండపాల నిర్వాహకులను వేధించారని పేర్కొన్నారు. ఇతర వర్గాల ప్రార్థన కేంద్రాల్లో ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు వస్తున్న శబ్దాలు పోలీసులకు, ముఖ్యమంత్రికి వినబడవా? కనబడవా? అని ప్రశ్నించారు. ముత్యాలమ్మ గుడి వద్ద నిరసనకారులపై అత్యంత పాశవికంగా దాడి చేయాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. ఒక కార్యకర్తకు తీవ్రగాయాలు అయ్యాయని, పోలీసులు అతడిని ఇంట్లో వదిలివెళ్లారని.. కానీ అతడి పరిస్థితి విషమిస్తుండటంతో తాము ప్రైవేట్‌ఆస్పత్రికి తరలించి చికిత్స అందేలా చూశామని చెప్పారు.

అఖండ భూమి

మంగళవారం 22-10-2024

## పల్లె పండుగలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు



**ఆలమూరు అక్టోబర్ 21 (అఖండభూమి):** కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాసరావు లు ఆలమూరు మండలంలోని కూటమి పార్టీల నాయకులతో కలిసి వివిధ గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైన్ లకు శంకుస్థాపనలు చేసినారు. పెనికేరు గ్రామంలో 25 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు, డ్రైన్ నిర్మాణమునకు శంకుస్థాపన కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాసరావు పాల్గొన్నారు. గుమ్మిలేరు గ్రామంలో 15 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు మరియు డ్రైన్ నిర్మాణ శంకుస్థాపనలోను, పెదపళ్ల గ్రామంలో 17 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డుకు అలాగే పినపళ్ల గ్రామంలో 25 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు, డ్రైన్ కు శంకుస్థాపన చేసారు. సంధిపూడి గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు, డ్రైన్ నకు ఆలమూరు గ్రామంలో 33 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు మండల టిడిపి అధ్యక్షులు మెర్ల గోపాల స్వామి, ఈదల సత్తిబాబు, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటీసీలు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, వివిధశాఖల అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, కూటమి పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలమూరు రోడ్డుపై ప్రయాణికులకు ఊరట

### వ్యాపారవేత్త విశ్వనాథం చొరవతో రోడ్డు చదును



**ఆలమూరు అక్టోబర్ 21 (అఖండభూమి):** మండల కేంద్రం ఆలమూరు మెయిన్ రోడ్ లోని ఆర్ అండ్ బి రోడ్డుకు ఏర్పడిన భారీ గోతులకు తాత్కాలిక ఉపశమనం లభించింది. జొన్నాడ-మండపేట ఆర్ అండ్ బి రోడ్డు పై ఏర్పడిన భారీ గోతులతో ఆలమూరు నుంచి కొత్తూరు వరకు రోడ్డు మరింత అధ్వాన్నంగా భారీ గుంతలు ఏర్పడడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతుండడం గుర్తించిన ఆలమూరుకు చెందిన వ్యాపారవేత్త వంటిపల్లి కాశీ విశ్వనాథం సోమవారం జెసిబి ఏర్పాటు చేసి భారీ గోతులను చదును చేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. వంటిపల్లి కాశీ విశ్వనాథం ఏర్పాటు చేసిన జెసిబితో జరుగుతున్న పనులను ఆలమూరు ఏఎంసీ మాజీ చైర్మన్ ఈదల నల్లబాబు పర్యవేక్షించి దగ్గరుండి భారీ గోతులను చదును చేయించారు. భారీ గోతులు వల్ల ప్రయాణికులు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి రోడ్డు చదును చేయించిన వంటిపల్లి కాశీ విశ్వనాథంను పలువురు అభినందించారు.

## కాకినాడ గ్రామీణ నియోజకవర్గంలో రోడ్ల పండుగ



**కాకినాడ జిల్లా అక్టోబర్ 21(అఖండ భూమి):** గత 5 ఏళ్లుగా గ్రామపంచాయతీలలో రోడ్లు ,డ్రైయిలు వంటి అభివృద్ధి పనులు జరగలేదని కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల కే పెద్ద ఎత్తున రోడ్లకు శంకుస్థాపనలు జరుగుతున్నాయని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేట లో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలలో మౌలిక వసతుల కల్పనకు గాను విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను గత ప్రభుత్వం దారి మళ్ళించిందని దీంతో పంచాయతీలలో కనీసం బ్లీచింగ్ పౌడర్ కొనడానికి కూడా నిధులు లేని దుస్థితి నెలకొందన్నారు. ఇటువంటి స్థితిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో 15వ ఆర్థిక సంఘం నిధుల తోబాటు ఉపాధి హామీ పథకం నిధులు పెద్ద ఎత్తున విడుదలయ్యాయన్నారు. కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ కృషితో ఉపాధి హామీ పథకం కింద రూ. 12 కోట్ల 63 లక్షలు విడుదలయ్యాయని అన్నారు. ఈ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులకు వారం రోజులపాటు విరామం లేకుండా వివిధ గ్రామాలలో శంకుస్థాపన చేయడంతో గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది అని అన్నారు. ఈ పనులను రెండు నెలల్లో పూర్తి చేసి సంక్రాంతి పండుగ నాడు ప్రారంభించాలనేది ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లక్ష్యమని ఆ దిశగా పనులు పూర్తి కావడానికి ఎమ్మెల్యే నానాజీ సంకల్పించారని అడబాల తెలిపారు.

## ఆలమూరులో పోలీస్ అమరవీరుల సంస్మరణ ర్యాలీ




**ఆలమూరు అక్టోబర్ 21 (అఖండభూమి):** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం ఆలమూరులో సోమవారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి మెయిన్ రోడ్ లో ర్యాలీ చేశారు. ఆలమూరు ఎఎస్సై రమణారెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొని ముందుగా అమరులైన పోలీస్ లకు నివాళు లర్పించారు. అనంతరం పోలీస్ స్టేషన్ నుంచి మెయిన్ రోడ్డు మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అమరులైన పోలీస్ లకు జోహార్లు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో గొట్టిముక్కుల నాసరయ్యకు స్థానం






**అక్టోబర్ 21 (అఖండభూమి):** ప్రకాశం జిల్లా త్రిపురాంతకం గ్రామం కు చెందిన స్థానిక కవి, రచయిత, తెలుగు అధ్యాపకులు గొట్టిముక్కుల నాసరయ్య ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని బుద్దాల కన్వెన్షన్ హాల్ లో 28 ప్రపంచ రికార్డులు సాధించిన అంతర్జాతీయ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో 24 గంటల 24నిమిషాల 24 సెకండ్ల పాటు నాన్ స్టాప్ కార్యక్రమాని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రపంచ సాహితీ కళా జాతర పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో గొట్టిముక్కుల నాసరయ్య పాల్గొని కవితగానం చేశారు, ఈ సందర్భంగా నాసరయ్యను శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డా. కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీ భూషణం, జాతీయ ప్రధాన కార్యదర్శి డా. పార్థ సారధి, జాతీయ మహిళ అధ్యక్షురాలు చిట్టె లలిత , టీడీపీ రాష్ట్ర మహిళ కార్యదర్శి కె. రాజ్యలక్ష్మి, శ్రీనాధుని 13 తరం వంశీయులు డా. కావూరి శ్రీనివాస శర్మ, స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తదితరుల చేతుల మీదగా ప్రపంచ బుక్ ఆఫ్ రికార్డు పురస్కార పత్రాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా నాసరయ్య మాట్లాడుతూ తన కలం ద్వారా తెలుగు భాష, వికాసం, సంస్కృతి సంప్రదాయాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. నాసరయ్యను తమ గురువులు, తల్లిదండ్రులు, బంధు మిత్రులు మరియు ఉభయ తెలుగు రాష్ట్రాల కవులు, కళాకారులు అభినందనలు తెలిపారు.

## కోసోమ్ గుడ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించిన వెల్ఫేర్ అసిస్టెంట్



**అల్లూరి జిల్లా. దుంబ్రిగుడ.అక్టోబర్ 21 (అఖండ భూమి ):** విద్యార్థులకుఇస్తున్న మధ్యాహ్న భోజనాన్ని వెల్ఫేర్ అసిస్టెంట్ ఓ. అరుణ్ ప్రకాష్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు రుచి కరమైన ఆహారాన్ని అందించాలని ఏజెన్సీ వారికి సూచించారు. మరుగుదొడ్లు ఉదయం సాయంత్రం శుభ్రం చేయాలని ఆయాకు సూచించారు. ఆ అనంతరం మహిళా పోలీస్ కె.ఈశ్వరమ్మ విద్యార్థి విద్యార్థులకు గుడ్ టిచ్, బ్యాడ్ టిచ్ గూర్చి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విలియంకేరి. నాగేశ్వరావు, అంగన్వాడీ టీచర్ గంసు పాల్గొన్నారు.

# గాం కొండ కు వంద సంవత్సరాల చరిత్ర ఉన్న రోడ్డు సౌకర్యం సున్నా





### స్వతంత్ర వీరులుతో సత్సంబంధాలు ఉన్న ప్రాంతం

**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) అక్టోబర్ 21:** తమ గ్రామానికి వందేళ్ల చరిత్ర ఉన్న నేటికీ రహదారి సౌకర్యానికి నోచుకోకుండా కొండల మధ్య బిక్కు బిక్కు మంటూ కాలం వెల్లదీస్తున్నామని గాంకొండ గిరిజన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొయ్యూరు మండలం నడింపాలెం పంచాయతీ పరిధిలో మారుమూలలో ఉన్న శివారు గ్రామమైన గాం కొండ కు ఎటువంటి రహదారి సౌకర్యం లేక నిత్యం అవస్థలు ఎదుర్కొంటూ కాలం వెల్లదీస్తున్న దయనీయ పరిస్థితి ఆ ప్రాంత గిరిజన ప్రజానీకానికి ఎదురవుతుంది.. స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న మన్యం వీరులు గాం గంటందొర గాం గంటందొర మల్లు దొర వంటి మహనీయులు పుట్టిన ప్రాంతంలో నేటికీ పాలకులు కనీస సౌకర్యాలైన రహదారి సౌకర్యం కల్పించకపోవడం తమ దౌర్భాగ్య పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని వారు అంటున్నారు. అంతేకాకుండా తాము పండించిన పంటలను బయట ప్రాంతాలకు తరలించి అమ్ముకోవాలన్న అనేక ప్రయాసలకు గురి కావాల్సి వస్తుందని కొన్ని సమయాల్లో బయట మార్కెట్లకు తరలించడానికి సౌకర్యం లేకపోవడంతో పండిన పంటను పశువులకు వేసే పరిస్థితి తమకు ఎదురవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మరీ ముఖ్యంగా గర్భిణీలు కానీ ఎటువంటి అనారోగ్యానికి గురైన రోగులును అయినా ప్రభుత్వ దావకానాలకు తీసుకు వెళ్లేందుకు అనేక ప్రయాసలు పడాల్సిన పరిస్థితులు తమకు నిత్యం ఎదురవుతూనే ఉన్నాయన్నారు .అయితే తమ గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలంటూ పాలకులకు అధికారులకు వందలసార్లు వినతి పత్రాలు అందించిన బుట్ట దాకులు అవుతున్నాయి తప్ప రహదారి సౌకర్యం మాత్రం కల్పించడంలో ఎవరో శ్రద్ధ వహించడం లేదని ఆరోపిస్తున్నారు. మన్యం అభివృద్ధి చెందిపోతుంది అంటూ ఓదరగొట్టే ప్రసంగాలు ఇచ్చే రాజకీయ నాయకులు మాత్రం గాంగొండకు త్వరలోనే రోడ్డు సౌకర్యం వస్తుందంటూ నమ్మబలకడం తప్ప నేటికీ కార్యరూపం మాత్రం దాల్చడం లేదన్నారు. గిరిజనుల బాగు కోసం ఏర్పాటున ఐటీడీఏ చుట్టూ కూడా అనేకసార్లు అప్లికేషన్ తో కాళ్లు అరిగేలా తిరిగామని వారు అంటున్నారు ఇప్పటికైనా ప్రస్తుతకూటమి ప్రభుత్వంలోనైనా తమ బాధలు తీర్చేందుకు రహదారి సౌకర్యం కల్పించి తమని ఆదుకోవాలని లేదంటే ఏళ్ల తరబడి ఎటువంటి రహదారి సౌకర్యాలు లేకుండా మూలన మగ్గుతున్న పరిస్థితి తమ వంతు అవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కురిసిన వర్షాలకు నేలమట్టమైన వరి పొలాలు





వి వి ధ్

### కన్నీటి పర్వతమైన వ్యవసాయ గిరిజన రైతులు

**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) 21 అక్టోబర్:** ఆరు కాలం కష్టపడి వేలాది రూపాయలు అప్పులు చేసి పెట్టుబడి పెట్టి వేసిన వరి పొలాలు ఆదివారం రాత్రి ఉరుములు మెరుపులతో కురిసిన భారీ వర్షాలతో పాటు ఈదురు గాలులు వేయడంతో వందలాది ఎకరాలు వరి పొలాలు నేలమట్టమయ్యాయి. మండలంలో వలసంపేట ,శరభన్నపాలెం, తీగల మెట్ట, గాం కొండ,తోపాటు గ్రామాల్లో వరి పంటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. దీంతో గిరిజన రైతులు ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రస్తుతం వరి పొలాల పంట పొట్ట దశలో ఉన్నాయని ఈ దశలో పొలాలన్నీ నేలకొరవడంతో చేతికి పంట అందే అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలాది రూపాయలు అప్పులు చేసి పెట్టిన పెట్టుబడులు కూడా రావని దీంతో తమ పరిస్థితి అగమ్య గోచరంగా తయారవునట్లేనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంట చేతికి అంది వచ్చే సమయంలో ఆకస్మికంగా ఈదురు గాలుల రూపంలో ప్రకృతి కన్నెర్ర చేయడంతో తమకు ఇలాంటి పరిస్థితులు తమ గిరిజన రైతాంగానికి దాపరిచాయని వాపోతున్నారు దీనిపై సంబంధిత అధికారులు సత్వరమే స్పందించి నేలమట్టమైన వరి పొలాలను పూర్తిస్థాయిలో పరిశీలన చేసి ప్రభుత్వానికి నివేదికలు అందచేయాలన్నారు అలాగే నష్టపోయిన రైతుకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించే విధంగా కూటమి ప్రభుత్వంలో ఉన్న నాయకులు స్పందించాలని ఈ ప్రాంత రైతులును ఆదుకోవాలని కోరుతున్నారు. లేకుంటే తమ పరిస్థితులు మరింత దయనీయంగా మారుతాయని స్పష్టం చేస్తున్నారు.

# ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం







**వెల్దుర్తి అక్టోబర్ 21 (అఖండ భూమి) :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణము నందు సోమవారం అమరవీరుల సంస్కరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వెల్దుర్తి కృష్ణగిరి బి అశోక్, మల్లికార్జునల ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ నుండి అమరవీరుల స్తూపం యొక్క చిత్రపటాన్నితో పోలీస్ అమర్ హై అని నినాదాలు చేసుకుంటూ ప్రభుత్వ బాలుర హైస్కూల్ విద్యార్థులనుతో ర్యాలీగా వెళ్లారు. స్థానిక పాత బస్టాండ్ సర్కిల్ నందు మానవహారంగా నిలబడి పోలీసుల త్యాగాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై లు మాట్లాడుతూ పోలీసుల త్యాగ ఫలితమే నేడు ప్రజాస్వామ్యంలో పోలీసులకు మంచి గుర్తింపు తెచ్చిందని అన్నారు. కార్యక్రమంలో వెల్దుర్తి క్రిష్ణగిరి పోలీస్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఐటీడీఏ పాలకవర్గ సమావేశం తక్షణమే ఏర్పాటు చేయాలి జి ఓ నెంబర్ 3 కోసం చర్చ జరగాలి





### ఐటీడీఏల్లో పూర్తిస్థాయి డిప్యూటీ డైరెక్టర్లు నియమించాలి

### పాచి పెంట చిన్నస్వామి కాంగ్రెస్ పార్టీ నాయకుడు డిమాండ్

**అల్లూరి జిల్లా, అరకువేలి, అక్టోబర్, 21,(అఖండ భూమి ):** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం అరకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాచిపెంట చిన్నస్వామి మీడియా మిత్రులతో మాట్లాడుతూ,ఐటిడిఏ పాలకవర్గ సమావేశం అంటేనే ఒక మినీ అసెంబ్లీ లాంటిది,ప్రతి మూడు నెలలకు ఒకసారి పాలకవర్గ సమావేశం జరపాలి, కానీ గత రాష్ట్ర ప్రభుత్వము గిరిజన సమస్యల పైన విస్మరించింది, ఈ రాష్ట్ర ప్రభుత్వం అయినా రాష్ట్రంలో ఉన్న ఐటీడీలలో తక్షణమే మినీ అసెంబ్లీ ఐటిడిఏ పాలకవర్గ సమావేశం ఏర్పాటు చేసి,గిరిజనుల సమస్య పరిష్కారం కోసం చర్చలు జరపాలని,ప్రధానంగా జి ఓ నెంబర్ 3 చట్టబద్ధత కొరకు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఎంపీ,శాసనసభ్యులు జడ్పిటిసిలు,ఎంపిటిసిలు,ఎంపీపీలు,అన్ని రాజకీయ పార్టీలు గిరిజన నాయకులు ద్వారా సమావేశం ఏర్పాటు చేయాలి, ఐదు షెడ్యూల్ భూభాగం 1/70 చట్టం పటిష్టంగా అమలు చేయాలి.అక్రమ నిర్మాణాలు ఆపాలి,ఐటీడీఏ పరిధిలో పూర్తిస్థాయి ఉద్యోగ నియామకాలు గిరిజనుల ద్వారా చేపట్టాలి రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గిరిజన ఆశ్రమ పాఠశాలలో,హెల్త్ వాలంటీర్లను రెవెన్యూ వాల్ చేయాలి,తొలి సంతకం అమలు చేయాలి,అదేవిధంగా బోయ వాల్మీకి గిరిజనేత్రులను గిరిజన జాబితాలో చేర్పించడానికి వ్యతిరేకంగా తీర్మానం ప్రవేశపెట్టాలని ఐటీడీఏల్లో పూర్తిస్థాయి డిప్యూటీ డైరెక్టర్లను నియమించాలని,ఈసమస్యల పైన గిరిజన కూటమి తెలుగుదేశం, జనసేన, బిజెపి,పార్టీల నాయకులు స్పందించాలని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాము,ఈ కార్యక్రమంలో ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్,తెలగంజి సోమేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మిడిశెట్టి గాసన్న. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాట్రేనికోనలో పోలీస్ అమరవీరుల దినోత్సవ ర్యాలీ



కాట్రేనికోన అక్టోబర్ 21 (అఖండ భూమి): కాట్రేనికోనలో పోలీస్ అమరవీరుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్.ఐ. అవినాష్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరులు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## లింక్ వర్కర్ స్కీమ్ గ్రామ స్థాయి సమావేశం...



ఎస్ రాయవరం మండలం అఖండ భూమి న్యూస్ అక్టోబర్ 21: మండలంలో పేట సూది పురం గ్రామం లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మరియు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్క ర్ స్కీమ్ ఆధ్వర్యంలో ఎస్. రాయవరం మండలం పేట సూదిపురం గ్రామంలో" విలేజ్ లెవెల్ మీటింగ్" నిర్వహించడం జరిగింది. లింక్ వర్కర్ స్కీమ్ సూపర్వైజర్ డి. రమణ యువతకి మరియు గ్రామస్తులు తో మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ కూడా హెచ్. ఐ.వి స్థితి ని తెలుసుకోవాలని,మన గ్రామాలలో ఉన్న హెచ్.ఐ. వి వ్యాధి గ్రస్థుల పట్ల వివిక్షత చూపకుండా వారికి సహాయ సహకారాలు అందించాలని ప్రభుత్వ పథకాల్లో వారికి అవకాశాలు కల్పించాలని తెలియజేయడం జరిగింది. ఐ. సీ. టి. సి, ఎ .ఆర్.టి. యెస్.టి.ఐ సెంటర్స్ సర్వీసెస్ గురించి తెలియజేయడం జరిగింది. లింక్ వర్కర్ ఎస్. భవాని మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు రక్త పరీక్షలు చేసుకొవాలి అన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి నాతవరం తాసిల్దార్



అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 21 అఖండ భూమి: దానా తుఫాన్ నేపథ్యంలో మండల స్థాయి అధికారులు వీఆర్వోలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ ఎ వేణుగోపాల్ అన్నారు సోమవారం నాడు మండల రెవెన్యూ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు లోతట్టు ప్రాంత ప్రజలు వద్దకు వెళ్లి వారికి అందుబాటులో ఉండాలని అన్నారు తాండవ రిజర్వాయర్ దిగువనున్న ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎలాంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తాసిల్దార్ తెలియజేశారు.

## పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

ఎనిబెర అనూష సర్పంచ్
దూపాడు గ్రామ పంచాయత్
త్రిపురాంతకం మండలం దూపాడు గ్రామంలో



జిల్లా ఇంచార్జ్ అక్టోబర్21 (అఖండ భూమి ): పోలీసులు త్యాగాలు విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేము, మరపురానివి వారిని స్మరించుకోవడం మన అందరి బాధ్యత నేర పరిశోధన మరియు ప్రజల సంరక్షణలో పోలీసుల సేవలు అజరామం, మన కళ్ల ముందు నిత్యం ఏ కష్టం కలిగినా ముందుగా అందరికీ గుర్తొచ్చేది ఒక్కేఒక్క పేర పోలీసు ఖాళీ డ్రస్ ఖరుకుదనం ఉన్న వెనుకాల ఉన్నది మనిషే కాబట్టి వారందరికీ మర్యాద, గౌరవం, విలువ ఇవ్వాల్సిన అవసరం మనకు ఉంది.ఎనిబెర అనూష సర్పంచ్ దూపాడు గ్రామ పంచాయత్

## పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఇవో. ఎస్. సుందరరావు


అల్లూరి జిల్లా. డుంబ్రిగుడ. అక్టోబర్.21. (అఖండ భూమి ): మండలంలోని గుంటసీమ, గేదలబంద, తుంద్రుమ్ముడ పాఠశాలలను మండల విద్యా శాఖ అధికారి ఎస్. సుందరరావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు అందుతున్న బోధన పై పరిశీలించి వర్క్ బుక్స్, మరియు పాఠ్యంశాలను పరిశీలించి విద్యార్థుల ద్వారా పలు ప్రశ్నలకు జవాబులు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పాఠ్య పుస్తకాలను చదివించారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలోనే అన్ని విషయాలు స్పష్టంగా అర్థమైనట్లు చెప్పాలని, ఉన్నత పాఠశాలలకు వెళ్లే సమయంలో వారు ఇబ్బంది పడకుండ %ూస్తుఖతీఖుశ్రీ% అన్నారు. ప్రతీ ఉపాధ్యాయుడు తమ పిల్లలను పై స్థాయికి పంపే విధంగా చూడాలని అన్నారు.గిరిజన ప్రాంతంలో తల్లిదండ్రులు చాలా మంది నిరక్ష్యరాస్యులు ఉన్నారని అందువల్ల మనమే విద్యార్థుల కు సరైన విద్య అందించాలని మండల విద్యా శాఖ అధికారి సుందరరావు తెలిపారు.

## కృష్ణా దేవి పేట లో పోలీసుఅమరవీరుల సంస్మరణదినోత్సవం



గొలుగొండ అనకాపల్లి అక్టోబర్ 21(అఖండ భూమి): అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం. ఏ ఎల్ పురం లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం. శరభన్న పాలెం కూడలి వద్ద ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా ఏ ఎల్ పురం. శబన్నపాలెం జంక్షన్ వద్ద పిఎస్ సిబ్బంది మరియు ఎఆర్ పార్టీ వారితో కలిసి ఫ్లెక్స్ బ్యానర్లు ఏర్పాటు చేసి.పోలీసు అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ తారకేశ్వరరావు మాట్లాడుతూ ఎందరో పోలీసు అధికారులు విధి నిర్వహణలో ప్రాణత్యాగాలు చేశారని. నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచిన. వారి అడుగుజాడల్లో మనందరం నడవాలని. ఈ సందర్భంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైటర్ రామారావు. ఏఆర్ పార్టీ సిబ్బంది.ప్రముఖులు. ప్రజలు పాల్గొన్నారు

## తల్లిదండ్రులు లేని పిల్లలకు అండగా నిలుస్తున్న: ప్రజానీకం



తుగ్గలి అక్టోబర్ 21 అఖండ భూమి న్యూస్: తుగ్గలి మండల పరిధిలోని మారెళ్ళ గ్రామంలో మరేళ్ళ గ్రామంలో అనాధలు గా అయినటువంటి పిల్లలకు అండగా నిలుస్తున్న చుట్టుపక్కల గ్రామాలు. వారికి కొంతమంది చందోలి గ్రామం వెంకటేశ్వర రెడ్డి 5000, గోవర్ధన్ రెడ్డి 5000, డి రంగస్వామి 2,500,%వఇ మీూా% శ్రీదేవమ్మ సైన్యం 6000, శ్రీకృష్ణ యూత్ 6000, హైదరాబాద్ రాజప్ప టీం 10,000 అనాధ అయినటువంటి పిల్లలకు అండగా నిలిచడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి ఈ విధంగానే స్పందించాలని ఈ చిన్నారులకు అండగా నిలిచాలని తల్లిదండ్రులు లేని లోటు తీర్చాలని ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరుతున్నాం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ వాల్మీకి అంజి, హొసూర్ రామచంద్ర , మీసేవ రాముడు, దేవరఇంటి వెంకటరాముడు,గొల్ల రామయ్య, నక్క చెన్నకేశవులు, మంగలి సుధాకర్, తదితరులు వేడుకొనుచున్నారు. ఈ అనాధ పిల్లలకు సహాయం అందించే వాళ్ళు 9949081540 ఈ నెంబర్ ద్వారా సమాచారం తీసుకుని గ్రామానికి వచ్చి చిన్నారులకు ఆర్థికంగా అన్ని విధాలుగా సహాయం చేస్తారని గ్రామస్తులు తెలిపారు.

## సారా బట్టి పై పోలీసులు దాడి



కాకినాడ జిల్లా: కిర్లంపూడి అక్టోబర్ 21( అఖండ భూమి ): గెద్దనాపల్లి గ్రామంలో ఏలూరు కాలవ గట్టును ఆనుకుని రహస్యంగా సారాబట్టి నిర్వహిస్తున్నట్లు కిర్లంపూడి ఎస్సై సతీష్ కుమార్ కు వచ్చిన సమాచారం మేరకు తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. పెద్దాపురం డి.ఎస్.పి శ్రీ శ్రీహరి రాజు గారి ఆదేశాల మేరకు, జగ్గంపేట సిఐ వైర్ కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో, కిర్లంపూడి ఎస్సై తన సిబ్బందితో కలిసి సోమవారం ఉదయం లైవ్ సారా బట్టిపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు 500 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అక్రమంగా సారా తయారీకి పాల్పడుతున్న గెద్దనాపల్లి గ్రామానికి చెందిన వి.శ్రీను అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అతనిని కోర్టు లో హాజరు పరచగా రిమాండ్ 4.11.2024 వరకు రిమాండ్ విధించగా సబ్ జైల్ కు తరలింపు.

# గ్యాస్ పైపు ఎమ్మార్పీ రేటు 100 మాత్రమే మేం మాత్రం 200 లకు అమ్ముతాం గ్యాస్ ఏజెన్సీ

గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ




కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) అక్టోబర్ 21: ఇండియన్ గ్యాస్ పైపు ఖరీదు కేవలం (ఎమ్మార్పీ రేట్ 100 రూపాయలు గ్యాస్ పైపు ప్యాకెట్ లో ప్రింట్ అయి ఉన్నప్పటికీ) పాడేరు ఐటీడీఏ ఆధ్వర్యంలో నడుపుతున్న గ్యాస్ గోడౌన్ లో మాత్రం 200 రూపాయలకు విక్రయిస్తున్నారనిఈ అక్రమాలపై అధికారులు చర్య తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడా రాధాకృష్ణ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ పైప్ సంఘటనపై అధికారులు వత్తాసు పలకడం చాలా హాస్యస్పందంగా ఉందని. పాడేరు, జిమాడుగుల, హుకుంపేట మండలాలు సంబంధి ఇండియన్ గ్యాస్ లబ్ధిదారులు వందలాదిమంది కిలోమీటర్ పొడవున క్యూ లైన్ లో నిల్చని ఉచిత గ్యాస్ ఈ కేవైసీ చేసుకోవడానికి గ్యాస్ గోడౌన్ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నారు. ఇదిలా ఉండగా. డబ్బులు ఉన్నా లేకపోయినా, తనకు అవసరం ఉన్నా లేకపోయినా 200 రూపాయలు డబ్బులు కడితే తప్ప ఈ కేవైసీ చేయబోమని తేల్చి చెప్తున్నారని లబ్ధిదారులు వాపోతున్న పరిస్థితి ఉందన్నారు కొంతమంది లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్ సంబంధించి ఫోన్ నెంబర్ యాడ్ అవ్వకపోవడం మీరు ఫోన్ నెంబర్ యాడ్ చేసుకోవాలని ఒక పైపు కనెక్షన్ ఇస్తున్నారు. అది కాకుండా ఫోన్ నెంబర్ యాడ్ అయిన తర్వాత మళ్లీ ఇంకో పైపు కట్టబెడుతున్నారు. ఇదేమిటని గతంలో పైపు తీసుకున్నం మళ్ళీ మాకెందుకు పైపు అని లబ్ధిదారుల ప్రశ్నిస్తే మీరు తీసుకున్నట్టు ప్రూఫ్ ఏంటి అని గ్యాస్ అధికారులు చెబుతూ పైపు కనెక్షన్ తీసుకోవాలేనంటూ హుకుం జారీ చేస్తున్నారని ఆరోపించారు కొంతమందికి లబ్ధిదారులు మేము ఈ కేవైసీ కోసమే వచ్చాము గత సంవత్సరం కొత్త గ్యాస్ కనెక్షన్ తీసుకున్నాము మాకు కేవలం ఈ కేవైసీ చేయండి అడిగిన అధికారులు వినకుండా పైప్ కొనవలసిందేనంటే చెబుతున్నారు. గతంలో కొత్త గ్యాస్ కనెక్షన్లకు ఉచితంగా ఇవ్వాల్సి ఉన్నప్పటికీ లబ్ధిదారుల దగ్గర నుండి 2000 రూపాయలు లబ్ధిదారులు దగ్గర నుండి తీసుకుంటుంటే గతంలో జరిగిన అక్రమాలపై అనేక పత్రికల్లో కథనాలు రావడంతో అధికారులు చర్యలు తీసుకున్నామని చెప్పి నేటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు గ్యాస్ పైప్ఎమ్మార్పీ రేటుకు కన్న 100 ఎక్కువగా అమ్ముతున్న గ్యాస్ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు

# అమరవీరుల పోలీసులు సమాజ సేవకు లు డిఎస్పి వెంకటరామయ్య, ట్రైనీ డిఎస్పి ఉషశ్రీ








పత్తికొండ అక్టోబర్.21. (అఖండ భూమి ): అమరవీరుల పోలీసులు సమాజ సేవకు లని పత్తికొండ డిఎస్పి వెంకట్రామయ్య అన్నారు సోమవా రం పత్తికొండ స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ప్రధానోపాధ్యాయు లు భ్రమరాంబ అధ్యక్షతన ఘనంగా నిర్వ హించారు ఈ కార్యక్ర మానికి ముఖ్య అతి థిలుగా పత్తికొండ డీఎస్పీ వెంకట రామ య్య,ట్రైనీ డీఎస్పీ ఉషశ్రీ మరియు సీఐ జయన్న లు హాజరయ్యారు ఈ కార్యక్రమం బీ సీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి ఆస్పరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగింది ముందుగా పోలీసు అమర వీరులకు నివా ళులు అర్పించారు.ఈ సభను ఉద్దేశించి డి.ఎస్.పి వెంకట రామయ్య మాట్లాడుతూ సమాజం శాంతి యుతంగా కొనసాగాలి అంటే పోలీసు తన విధి నిర్వహణలో అంకి త భావంతో పనిచేయాలి అన్నారు.విధిని ర్వహణలో కొన్ని సందర్భాలలో తమ ప్రా ణాలను సైతం పణంగా పెట్టి విధులను నిర్వర్తించడం వలన ప్రాణాలను కోల్పోవల సి వస్తుంది అని అన్నారు. అలాంటి వీర పోలీసు జన్లకు ప్రతి సంవ్సరం అక్టోబర్ 21వ తేదిన సంస్మరిస్తూ నివాళులు అ ర్పిస్తూ ఉంటామన్నారు.తన విధి నిర్వహణ లో ఎదుర్కున్న ఇబ్బందులను ,సంఘటన లను సోదాహరణంగా వివరించారు.అమ్మా యిలు టీనేజ్ లో చాలా జాగ్రత్తగా ఉండాల ని,ఇటీవలి కాలంలో సైబర్ నేరాలు జరుగు తున్నాయి అని వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలి అని సూచించారు.మీ లక్ష్యం, ఆశ యం మీరు మరచిపోకూడదు అన్నారు.మీ జీవితం మీ చేతుల్లో ఉంది అన్నారు.మీ జీ వితానికి మీరే శిల్పులు అన్నారు. భ్రమ రాంబ,ఆస్పరిశ్రీనివాసులు,విలేకరి గోపాల్ డీఎస్పీ వెంకటరామయ్య సేవలను కొని యాడారు.బీసీ సంఘం ఆధ్వర్యంలో పాఠ శాలలో అమ్మాయిలకు "పోలీసులు – సమా జభద్రత"అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. బహుమతులు అందజేశా రు.ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ జయన్న, అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి స త్య నారాయణ,రాజశేఖర్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలకు అండ గా నిలుస్తాం.గ్రామలా ప్రజానీకం



పత్తికొండఅక్టోబర్.21. (అఖండ భూమి ): తల్లిదండ్రులు లే ని అనాధ పిల్లలకు అండగా నిలుస్తామని వివిధ గ్రామాల ప్రజలు ముందుకు వచ్చి విరాళాలు సేకరించారు ఆదివారం చందోలి గ్రామంలో తుప్పటి లక్ష్మి హఠాత్ గా మర ణించడంతో ముగ్గురు పిల్లలు అనాధలుగా అయిన పిల్లలకు అండగా సోమవారం చు ట్టుపక్కల గ్రామాలు ప్రజలు ఆర్థిక సహా యం అందించేందుకుముందుకు వచ్చారు పత్తికొండ మండలం చందోలి గ్రామం వెంక టేశ్వర రెడ్డి 5000, గోవర్ధన్ రెడ్డి 500 0, డి రంగస్వామి 2,500, పెద్దహుల్తి గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ సై న్యం 6000, శ్రీకృష్ణ యూత్ 6000, హైదరా బాద్ రాజప్ప టీం 10,000 చందోలి గ్రామ సచివా లయం అధికారులు 6000 రూపాయలు తల్లిదండ్రులను కోల్పోయి అనాధ పిల్లలకు సహాయం అందించారు ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి ఈ వి ధంగానే స్పందించాలని ఈ చిన్నారులకు అండగా నిలిచాలని తల్లిదండ్రులు లేని లో టు తీర్చాలని ఈ అనాధ పిల్లలకు సహా యం అందించే వాళ్ళు 9949081540 ఈ నెంబర్ ద్వారా సమాచారం తీసుకుని గ్రా మానికి వచ్చి చిన్నారులకు ఆర్థికంగా అన్ని విధాలుగా ప్రతి ఒక్కరు ముందుకు రావాల ని చందోలి గ్రామ ప్రజలు కోరుచున్నారు

## పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఇవో ఎస్. సుందరరావు




అల్లూరి జిల్లా. డుంబ్రిగుడ. అక్టోబర్ 21. (అఖండ భూమి ):మండలంలోని గుంటసీమ, తుంద్రుంగూడ, గేదలబంద పాఠశాలలను మండల విద్యా శాఖ అధికారి ఎస్. సుందరరావు సోమవారం తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న విద్యపై పరిశీలించారు. విద్యార్థులచే పాఠ్యంశాలను చదివించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, వర్క్ బుక్స్ తప్పనిసరిగా రాయించి తప్పులుంటే తిరిగి రాయించాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. సిల్బాస్ ప్రకారం పాఠ్యంశాలను పూర్తి చేయాలని, వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచాలని సమస్యలు ఉన్నట్లైతె తక్షణమే తన దృష్టికి తేవాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, ప్రభుత్వం ఆదేశాల మేరకు పెండింగ్లో ఉన్న అన్ని పూర్తి చేయాలని మండల విద్యా శాఖ అధికారి శెట్టి. సుందరరావు ఉపాధ్యాయులకు సూచించారు.

## పోలీసు అమరవీరుల సేవలు మరువలేనివి



నర్సీపట్నం, అక్టోబర్-21( అఖండ భూమి ): పోలీసు అమరవీరుల దినోత్సవ వేడుకల్లో భాగంగా.. ప్రజల సంరక్షణలో పోలీసులు నిర్వహించే విధులకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఎవరికి ఏ కష్టం వచ్చినా అలాగే ఎలాంటి అన్యాయం జరిగినా ముందుగా ప్రతి మనిషి పలికేది పోలీసు అనే పదాన్ని. అలాంటి పోలీసు విధుల్లో ప్రాణాలు కోల్పోయిన అమరులైన పోలీసు పోరాట పటిమలు, త్యాగాలు మరువలేనివి. విధుల నిర్వహణలో వారు చేసిన త్యాగాలు గుర్తు చేసుకోవడమే పోలీసు అమరవీరుల దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుంది. ఈ సందర్భంగా పోలీసు అమరవీరులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విధుల నిర్వహణలో త్యాగాలతో అమరులైన పోలీసు అమరవీరులకు నివాళులు అర్పిస్తున్నట్లుగా విశాఖపట్నంలోని సిటీ పోలీస్ గా విధులు నిర్వర్తిస్తున్న నెల్లూరి గోవిందరావు తెలియపరిచారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి
## అరకు ఎమ్మెల్యే మత్స్యలింగం



అల్లూరి జిల్లా. డుంబ్రిగుడ. అక్టోబర్ 21. (అఖండ భూమి ): అభివృద్ధి పనులు వేగవంతంగా చేయాలని అరకులోయ నియోజకవర్గం ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం తెలిపారు. సోమవారం హుకుంపేట మండల కార్యాలయాన్ని సందర్శించారు. మండల స్థాయి అధికారులతో కలిసి గ్రామాల అభివృద్ధి పనులపై ప్రత్యేక సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాలకు అందుతున్న పనుల పూర్తి వివరాలను అడిగి తెలుసుకొని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పలు అంశాలపై సమగ్ర సమీక్ష జరిపించారు.


## కాట్రేనికోన ఈకేవైసీ కోసం ఎగబడిన వినియోగదారులు



కాట్రేనికోన అక్టోబర్ 21 అఖండ భూమి: కాట్రేనికోన స్థానిక ఇండేన్ గ్యాస్ కార్యాలయం వద్దకు ఈ కేవైసీ కోసం సోమవారం వినియోగదారులు భారీగా తరలి వచ్చారు. దీపావళి నుంచి ప్రభుత్వం ఉచిత గ్యాస్ పథకం అమలు చేస్తామని ప్రకటించడంతో ఈ కేవైసీ ఉన్నవారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని ప్రచారం జరుగుతుండటంతో ఈ కేవైసీ కోసం వినియోగదారులు ఎగబడ్డారు. ఒకే సారి వినియోగదారులు రావడంతో అక్కడ పరిస్థితిని అదుపు చేయలేక సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో ఉచిత గ్యాస్ పథకం అమలుకు ప్రభుత్వం నిబంధనలు విడుదల చేయాలని వినియోగదారులు కోరుతున్నారు

## ఎ ఎల్ పురం ఆర్ టి సి కాంప్లెక్స్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిపో మేనేజర్ కివినతి పత్రం






గొలుగొండ అనకాపల్లి జిల్లా అక్టోబర్ 21 (అఖండ భూమి): అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం లో మేజర్ పంచాయతీ అయిన ఎ ఎల్ పురం ఆర్.టి.సి కాంప్లెక్స్ లోని నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎ ఎల్ పురం సర్పంచ్ అనకాపల్లి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత గ్రామస్తులతో నర్సీపట్నం ఆర్ టి సి డిపో మేనేజర్ ఎమ్ ఎస్ ధీరజ్ కలిసి వినతిపత్రం అందజేశారు.విన్నవించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుజాత మాట్లాడుతూ ఎ ఎల్ పురం ఆర్ టి సి బస్ కాంప్లెక్స్ లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలు తో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. సమస్యలు పరిశీలించి తక్షణమే పరిష్కరించక పోతే ఆందోళన చేపడతామన్నారు. గతములో ఒక మంచి ఉద్దేశముతో గ్రామ పంచాయతీ నుండి సుమారు 20 సెంట్ల స్థలాన్ని కేటాయించి ఆర్.టి.సి కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపట్టారని కానీ కాంప్లెక్స్ ఆవరణములో ఆర్.టి.సి యాజమాన్యం షాపులు నిర్మించి స్వప్రయోజనాలు చూసుకొంటుందని ఆరోపించారు. ప్రయాణికులు సౌకర్యలను పట్టించుకోవడం లేదని అలాగే ప్లాట్ ఫామ్ నిర్మాణం లేక ప్రయాణికులు ప్రజలు చాల ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యలు డిపో మేనేజర్ పరిష్కారం చూపుతారని వారి దృష్టికి తీసుకొని వెళ్ళమని దీనిపై ఆయన శానుకూలంగా స్పందించారని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గొల్తి.తాతజీ, కర్రి.ప్రకాష్ రావు,కాళ్ళ.సత్తిబాబు,కర్రి.నరసియ్య మరియు మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా పల్లె పండుగ వారోత్సవాలు



### సీసీ రోడ్లకు శంకుస్థాపన చేస్తున్న ఇన్చార్జి గూడూరి ఎలక్షన్ బాబు

**త్రిపురాంతకంఅఖండ భూమి అక్టోబర్ 21:** యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు త్రిపురాంతకం మండలంలో పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా మిరియంపల్లి, కంకణాలపల్లి, ముడివేముల, కొత్త ముడివేముల, జి ఉమ్మడివరం, డి వి న్ కాలనీ, కొత్త అన్నసముద్రం, పాత అన్న సముద్రం, ఎండూరివారిపాలెం, సంఘం తండా, చెర్లోపల్లి గ్రామాలలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లకు మండల టీడీపీ నాయకులు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మండల ప్రభుత్వ అధికారులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

# ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్ వైసిపి నాయకులపై ఫైర్ అయిన టిడిపి నాయకులు




**పుల్లలచెరువు (అఖండభూమి) అక్టోబర్ 21వ తేదీ:** ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈరోజు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో పుల్లలచెరువు మండలం టిడిపి మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్ మాట్లాడుతూ. ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుపై అసత్య ప్రచారాలు ఇసుక మాఫియా. రేషన్ దందా అధికారులు బెదిరించి డబ్బులు వసూలు చేసిన నాడు ఎన్నో ఎన్నో అబద్ధపు మాటలు మాట్లాడడమే కాక మా టిడిపి నాయకుల పైన ఎన్నో నిరాధారమైన ప్రచారాలు చేయటం ఎమ్మెల్యే తాడిపత్రి చంద్రశేఖర్ అది తగదని హేతువు పలికాడు. వారానికి ఒకసారి వచ్చే వైసీపీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ నోరు అదుపులో పెట్టుకోవాలని మీకు దమ్ముంటే మా అక్రమాలు నిరూపించాలని అని సవాల్ విసిరాడు ఇంకొక్కసారి ఇలాంటి అబద్ధపు ప్రచారాలు మాట్లాడితే చట్టపరంగా మీ పైన మీ వైసీపీ నాయకుల పైన ఎంక్వయిరీ చేస్తాము మీ మోసాలను నిరూపిస్తామని పయ్యావుల ప్రసాద్ ఉన్నారు. అంతేకాదు చేపల మడుగు సర్పంచి సత్తిరెడ్డి ఖబడ్దార్ ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడు నీవు చేసిన మోసాలు అక్రమాలు భూ దందాలు అన్ని మాకు తెలుసు మీది దొంగల పార్టీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ దొంగ నాయకులను పక్కన పెట్టుకొని ఏవేవో అవగాహన లేని మాటలు మాట్లాడుతున్నాడు ఆ మాటలు నీ స్థాయికి తగినవి కాదు అని వారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కాకర్ల కోటయ్య, రెంటపల్లి సుబ్బారెడ్డి తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# గూడ విద్యార్థులకు అరకు ఎమ్మెల్యే పాఠాలు



**అల్లూరి జిల్లా. డుంబ్రిగుడ. అక్టోబర్ 21. (అఖండ భూమి ):** అరకు నియోజకవర్గం శాసన సభ్యులు రేగం మత్యలింగం సోమవారం హుకుంపేట మండలంలోని గూడ ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా 4వ తరగతి విద్యార్థునులకు గణితం పాఠాలు బోధించారు. 10వ తరగతి విద్యార్థులతో విద్యాభ్యాసం గురించి మాట్లాడి వారు ఎలా చదవాలో సూచించారు. ఉపాధ్యాయులకు విద్యార్థులకు బోధించే టప్పుడు ద్రుష్టి పెట్టపెట్టాలన్న విషయాలను వెల్లడించారు. పాఠశాల వంట గదిని సందర్శించి ఆహార నాణ్యతను పరిశీలించారు.

# పట్టణంలో పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం





**యర్రగొండపాలెం అక్టోబర్ 21 (అఖండభూమి):** యర్రగొండపాలెం పట్టణంలో పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. అమరులైన పోలీసులకు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం సిఐ ప్రభాకరరావు మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణత్యాగాలు చేసిన వారిని స్మరించుకోవడం మనందరి కర్తవ్యం అన్నారు. కుటుంబంతో జరుపుకునే పండుగకు కూడా అందుబాటులో లేకుండా ప్రజల కోసం జీవించి ప్రాణాలను ఫణంగా పెట్టి మరణిస్తున్న పోలీసుల త్యాగాన్ని గుర్తించి, మనం ప్రతి ఏటా అక్టోబర్ 21న పోలీసులు అమరవీరుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ముందుగా యర్రగొండపాలెం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ సెంటర్ లో మానవహారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు పి చౌడయ్య, సంపత్ కుమార్, మహేష్, అనిల్ కుమార్తో పాటు ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏమైనా ఆధారాలు ఉంటే నిరూపించండి

**ఎర్రగొండపాలెం అక్టోబర్ 21 (అఖండభూమి):** కుంభకోణాలు చేసింది తాము కాదని, ఏమైనా ఆధారాలుంటే నిరూపించాలని టిడిపి యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల కన్వీనర్లు చేకూరి సుబ్బారావు, పయ్యావుల ప్రసాద్ సవాల్ విసిరారు. సోమవారం యర్రగొండపాలెం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన వాలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇసుక, మద్యం, భూకబ్జాలు చేసింది ఎవరో ప్రజలందరికీ తెలుసన్నారు. భూఆక్రమణలు, దోపిడిలు, దౌర్జన్యాలు చేసింది ప్రజలందరికీ తెలుసన్నారు. మంత్రి నియోజకవర్గమైన యర్రగొండపాలెంలో అధిక నిధులు తెప్పించి అభివృద్ధి చేయాల్సింది పోయి ప్రభుత్వ ఆస్తులు దోచుకున్నారని ఆరోపించారు. జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో ఒక పక్క తిరుగుతూ, మరోపక్క ఆ వ్యక్తినే ఓడించేందుకు అదే పార్టీ నేత నుంచి ముడుపులు తీసుకున్న సంస్కృతి మాదికాదన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాకర్ల కోటయ్య, శనగా నారాయణరెడ్డి, బివి సుబ్బారెడ్డి, కంచర్ల సత్యనారాయణ గౌడ్, మంత్రు నాయక్, మెడబలిమి అచ్యుతరావు, షేక్ మస్తాన్వలి, చెవుల అంజయ్యతో పాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో ఒక సంవత్సరం జైలు శిక్ష

**బెల్లంపల్లి అక్టోబర్ 21టఅఖండ భూమి :** బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మార్చి 2024 రోజున గంగాదారి రాజ్‌కుమార్ ఇచ్చిన పిర్యాదు మేరకు బట్వాన్‌పల్లి(వి)బెల్లంపల్లి. చౌదేశ్వరి బెల్లంపల్లిలోని హై టెక్ వైన్ షాప్ లో గుర్తు తెలియని దొంగలు వైన్ షాప్ తాళం పగల గొట్టి షాప్ కౌంటర్ లో ఉన్న సుమరు 53,000/- షాప్ లోని వైన్ కాటన్ బాక్స్ సుమారు 7,000/- విలువ గలిగిన వైన్స్,సుమారు వాటి విలువ 60,000/-రూపాయలు గల వాటిని ఎత్తుకొని పోయినారని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా,అప్పటి ఎస్ హెచ్ ఓ డి.రమేష్ కేస్ నమోదుచేసి సమగ్ర విచారణ జరిపగా,నేరస్తుడు యగు గుండేటి రాకేష్ అను అతణ్ణి పై చార్జెషీట్ ఫైల్ చేయన్నయినది.ఇట్టి కేసులో ప్రస్తుత ఎస్ హెచ్ ఓ %ఖ%.మహేందర్,కోర్టు మహిళ కానిస్టేబుల్ ఏ.తిరుమల ఆరు గురు సాక్షులను పి.పి, ముందు ప్రవేశ పెట్టగా కే. అజయ్ కుమార్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసక్యూటర్ ఆరు గురు ప్రధాన సాక్షుల తరుపున వాదించగా బెల్లంపల్లి జే ఎఫ్ సి ఎం మేజిస్ట్రేట్ జే.ముకేశ్ సాక్షులను విచారించగా నిండుతునిపై నేరము రుజువు కావడంతో నిందితుడైన గుండేటి రాకేష్ కు సోమవారంరోజున ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్ష అలాగే 50/- జరిమాన విధించడం జరిగిందని బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ హెచ్ ఓ, కే.మహేందర్ తెలిపారు...

# పుత్తడి గైరంపేట ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ వి ఆర్ పి పై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు




**గొలుగొండ అనకాపల్లి జిల్లా అక్టోబర్ 21 (అఖండ భూమి):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం పుత్తడి గైరంపేట ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. వి ఆర్ పి. అనిమిరెడ్డి రాజేశ్వరి. చేసిన అవినీతిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని అనకాపల్లి జిల్లా కలెక్టర్ వారి కార్యాలయానికి. పుత్తడి గైరంపేట గ్రామానికి చెందిన. ఆర్ పి నాయుడు. స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు.వివరాల్లోకి వెళితే పొత్తడి గైరంపేట పంచాయతీలో 6 గ్రామాలు కలవు. ఈ 6 గ్రామాలలో. వి ఆర్ పి అనిమిరెడ్డి రాజేశ్వరి. 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు. ఉపాధి పనికి వెళ్లకపోయినా. కొందరి పుస్తకాలు వీఆర్పీ మైంటైన్ చేస్తూ వారి ఖాతాలో డబ్బులు వేయించి ఆమె వసూలు చేసుకుంటుందని. ముంగర్లపాలెం రెవెన్యూలో భూములకు ట్రెంచ్ పనులు పెట్టకపోయినా లబ్ధిదారుని పాస పుస్తకం పేరున ఎస్టిమేట్ వెయ్యకుండా ఐడి నెంబర్ లేకుండా పనిచేయడం జరుగుతుందని అందులో ఒక రైతుకు సర్వే నంబరు 102 -1 లో ఇంచుమించు సుమారు 9 ఎకరాలు భూమి కలదు అతనికి సుమారు 6. 50.000. వేల రూపాయలు పని చేసి ఉన్నారు వారు గ్రామంలో లేకపోయినా. ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు లేకపోయినా. వాళ్ల భూములకు ట్రించ్ పనులు పెట్టడం జరిగింది 1 గంట బుచ్చియ్య.2 గంటా నాగరాజు.3 ముంతా మల్లేశ్వరరావు. 4ముంత అప్పారావు.5 ముంతా లక్ష్మణ.6 ముంత నూకరాజు.7 దండి దేముడు.8 కోటాన రామరాజు.వీరికి పనులు చేయడం జరిగింది అని వైయస్సార్సీపి. పార్టీ నాయకులకు కార్యకర్తలకు పని పుస్తకాలు లేకపోయినా వారికి లబ్ధి చేరే విధంగా పనిచేస్తున్నారని. రాజకీయ విభేదాలు తీసుకొచ్చి రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తున్నారని వీఆర్పీ తన సొంత పొలంలో కంటారం గ్రామంలో. ఉపాధి హామీ పని వారిని తీసుకెళ్లి అనధికారికంగా పని చేయించుకుని. ప్రభుత్వం ద్వారా పనికి వెళ్లిన కూలీలకు ఉపాధి హామీ ద్వారా బిల్లు పెట్టించిందని. అంతేకాకుండా. దుగనబోయిన వెంకట్రావు. దుగనబోయిన జ్యోతి. వీరి ఇరువురు గత 12 సంవత్సరాలుగా తిరుపతి దగ్గర కోళ్ల ఫారం లో పని చేసుకుంటున్నారు వాళ్ల పేరును 12 సంవత్సరాల నుండి ఉపాధి హామీ పనిమచ్చర్లు వేసి సుమారు వీరి దగ్గర్నుంచి 68,000. రూపాయలు తీసుకోవడం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు వీఆర్పీ పై తక్షణమే ఎంక్వయిరీ చేసి ఈమె పై చర్యలు తీసుకోవాలని అనకాపల్లి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు ద్వారా కోరమని. ఆర్ పి నాయుడు తెలిపాడు

# నర్సీపట్నంలో ఇసుక పాలసీపై భారీ శాంతియుత ర్యాలీ





### ఆర్డీవో కి వినతి పత్రం అందజేత..

**నర్సీపట్నం, అక్టోబర్-21( అఖండ భూమి ):** నర్సీపట్నంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలోఇసుక పాలసీ పట్ల భారీ శాంతియుత ర్యాలీ నిర్వహించిన కార్యక్రమం గా జరిగింది. నిర్వహించిన ర్యాలీలో భాగంగా నాలుగు మండలాల నుండి పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు మహిళలు వైసీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అన్నట్లుగా తెలియపరిచారు. దీంతో నర్సీపట్నం మెయిన్ రోడ్డు అంతా వైసీపీ జెండాలతో అలాగే ఇసుకను ఉచితంగా ఇవ్వాలంటూ నినాదంగా అలాగే జై జగన్ జై జై జగన్ వంటి నినాదాలతో మెయిన్ రోడ్డు ప్రాంగణం నిండిపోయేలా కనిపించింది. అయితే కార్యక్రమంలో ముఖ్యాంశంగా స్థానిక మాజీ ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఎక్కడ ఇసుక ఉంటే అక్కడ ఇసుకను ఎడ్లు బళ్ళు, ట్రాక్టర్లు తీసుకువెళ్లి ఉచితంగా ఉపయోగించుకోవచ్చు అన్నట్లుగా ప్రకటిస్తున్నప్పటికీ మరి ఎందుకు టాక్సు వంటివి అని ప్రధానంగా ఈ విషయమై కార్యక్రమం మొత్తం సాగినట్లుగా కనిపించింది. అనంతరం ఈ విషయమై స్థానిక ఆర్డీఓ కు వైసీపీ శ్రేణులతో కలిసి వినతి పత్రం అందజేసినట్లుగా తెలియపరిచారు. అలాగే స్థానిక మాజీ ఎమ్మెల్యే గణేష్ ఇసుక సమస్య విషయమై ప్రస్తావిస్తూ ప్రజలకు ఉచితంగా ఇసుక ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని ర్యాలీ కార్యక్రమంలో తెలిపారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో ఇసుక కొరకు ఉచితంగా ఇచ్చే విషయమై పోరాడుతామన్నట్లుగా కూడా తెలుపుతూ కార్యక్రమంలో ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే గణేష్ తో పాటు వైసిపి నాయకులు, కార్యకర్తలు, నాలుగు మండలాల నుండి వైసీపీ శ్రేణులు, మహిళలు పాల్గొన్నారు అన్నట్లుగా తెలియపరిచారు.

# సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పర్మనెంట్ వేతనాలపెంపు పీ ఎన్ఆర్ బోనస్ ఎప్పుడు చెల్లిస్తారో చెప్పండి

### సింగరేణి యాజమాన్యానికి టీఎన్టీయూసి సూటి ప్రశ్న:టీ. మణిరాంసింగ్ ప్రధాన కార్యదర్శి



**బెల్లంపల్లి అక్టోబర్21 అఖండ భూమి:** సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికలు జరిగి సుమారు 10 నెలలు గడుస్తున్న ఎన్నికల సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు హామీలు మాత్రం ఇంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని సింగరేణి కాలర్స్ లేబర్ యూనియన్ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి మని రామ్ సింగ్ తెలిపారు.అలాగే సింగరేణిలో పనిచేస్తున్న సుమారు 25 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు చాలీచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు,తెలంగాణ రాష్ట్రం వస్తే మా వేతనాలు పెరుగుతాయని పర్మిట్ చేస్తారని ఆశించిన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు గతంలో పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం మొండి చేయి చూపింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనైనా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఔట్సోర్సింగ్ కార్మికులకు గుర్తించుకోవాలని కోరారు. టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కాంట్రాక్ట్ కార్మికుల యొక్క హక్కుల కోసం 18 రోజుల సమ్మె లో పాల్గొని నష్టపోయిన కాంట్రాక్ట్ కార్మికు లు నిరాశ నిస్పృహలో ఉన్న నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారి వేతనాల పెంపు కనీసం నెలకు 26,000 తగ్గకుండా జీవో చేయాలని వారికి వేతనాల పెంపు కోల్ ఇండియాలో అమలవుతున్న ఫస్ట్ క్యాటగిరి వేతనాలను ఇప్పించే విధంగా చర్యలు తీసుకో నీ కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయా లి దసరా పండగ సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులకు 5000 రూపాయలు లాభాల వాటా ప్రకటించినప్పటికీ కొంతమంది కాంట్రాక్ట్ కార్మికులకు కాంట్రాక్టర్లు లాభాల వాటా డబ్బులు చెల్లించలేదు వెంటనే సింగరేణి యజమాన్యం అట్టి కాంట్రాక్టర్ల మీద చర్య తీసుకుని కాంట్రాక్ట్ కార్మికులకు డబ్బులు చెల్లించే విధంగా యజమాన్యం చొరవ చూపాలని పిఎల్ఆర్ దీపావళి బోనస్ కూడా పెర్మనెంట్ కార్మికులతో సమానంగా కాంట్రాక్ట్ కార్మికులకు కూడా చెల్లించాలని బొగ్గునిక్షేపాలు అయిపోయిన ఏరియాలలో ఖాళీగా ఉన్న కోటర్స్ విద్య వైద్యం వారి కుటుంబాలకు అందించాలని సింగరేణి యజమాన్యానికి టిఎన్టియుసి డిమాండ్ చేస్తుంది.లేకపోతే టిఎన్టిసి ఆధ్వర్యంలో అన్ని ఏరియాలలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. బెల్లంపల్లి టిఎన్టియు సి ఆఫీసు నందు జరిగిన సమావేశంలో టీ మణి రామ్ సింగ్ సింగరేణి కాలరీస్ లేవని ప్రధాన కార్యదర్శి పిఎన్టియుసి గద్దెల నారాయణ ఉపాధ్యక్షులు కే.నారాయణ బొల్లు మల్లయ్య,పుల్లూరు భూషణ్,మాసాడి గోపాల్,బి. సత్యనారాయణ,డి.పోశం కొంతం యాదగిరి, ఎండి.హసన్,నవీన్ పాండే,ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాప్యం శాపమా, పాపమా ?







### కవి,లెక్చరర్ వి.శేషారావు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21(అఖండ భూమి):** ప్రతి ఊరిలో ఏదో ఒక గడపలో వృద్ధాప్యంలో తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదనే వార్త అతిసాధారణమైంది.చిన్నప్పుడు ఆలనా పాలనా చూసుకు నే తల్లిని కనీసం గౌరవించక రోడ్డుపై వదిలేస్తున్న దృశ్యా లెన్నో చూస్తున్నాం, బిడ్డకు ఆకలి ఎప్పుడవుతుందో తల్లికి తెలుసు అలాంటి తల్లికి ఏమా త్రం చెప్పకుండానేగడప నుంచి మాతృమూర్తిని గెంటేస్తున్న సుపుత్రులుఎంతోమంది.జీవితంలో బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం సహజం. పుట్టి, పెరిగి, బాధ్యతలు మోస్తూ చి వరిదశకుచేరుకుంటారు.కుమా రులు, కూతుళ్లను పెంచిపోషిం చి, విద్యా బుద్దులు చెప్పించి ప్రయోజకులనుచేసి,ఆస్తిపాస్తు లను సమకూర్చి, పెళ్లిళ్లు చేసి ఓ దారి చూపించి చివరి దశలో మనవళ్లు, మనవరాళ్లతో కబు ర్లు చెబుతూ ఆడుతూ పాడు తూ గడిపే సమయం ఇది.ఆ వయసులోనూ వారి ఆలోచన లు వారసుల గురించే. వారికి ఏ కష్టం రాకూడదని, జీవితాం తం హాయిగా ఉండాలని పరిత పిస్తుంటారు.ఆ దశలో కూడా ఆమె కొడుకులు ఏదేని వక్ర మార్గం అనుసరిస్తుంటే వారిని మంచి దారిలో పెట్టే ప్రయత్నం లో కొన్ని సలహాలు, సూచన లు చేస్తుంటారు.చాలా మందికి వృద్ధాప్యదశలో ఉన్న తల్లిదం డ్రుల సలహాలు నచ్చవు.వారి ని ఇంట్లోనిరుపయోగంగాఉన్న ఒక వస్తువులాభావిస్తుంటారు. ఇది వృద్ధులకు శాపం లాంటి ది. పిల్లలు తమను పలకరిం చాలని, తమతో కొంత సమ యం గడపాలని వృద్ధులుకోరు కుంటారు.కానీ మారుతున్న కాలం, వేగవంతమైన జీవన విధానం వారిని తెరచాటుకు నెట్టేస్తున్నాయి.వారి త్యాగా లపై నిర్మించుకున్న జీవితాల్లో వారికే చోటు దొరకడం లేదు. ఒక్కపూట అన్నం పెట్టలేక,ఆల నా పాలన చూడలేక కొందరిని రోడ్డు మీద వదిలేస్తుంటే, మరి కొందరువృద్ధాశ్రమాల్లోవదిలేస్తు న్నారు.ఈ నేపథ్యంలో వృద్ధుల పట్ల నిరాదరణ తగ్గించేందుకు, ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. ప్రపంచంలోనే ఎక్కువ మంది యువకులున్న నేటి భారత్... 2025 నాటికి 15.8కోట్ల మం ది వృద్ధులకు ఆవాసంఅవనుం దనిఅంచనా.మరివారిని చసు కునేవారెవరు? గుండె ల పైకి ఎత్తుకుని పెంచిన వారి. గుండె పైనే తంతున్న ఘటనలు రోజు కోకటిచూస్తున్నాం.తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లలపై కఠినంగా వ్యవహరిస్తూ వృద్ధు ల పక్షాన ఈ మధ్య కోర్టులు నిలవటం మంచి విషయం.గ్రామాల్లో ఉపాధి కొరతపెరుగుతున్నపట్టణీకరణపడిపోతున్నమానవసంబంధాలు.మాన వతా విలువల పతనానికి దారి తీస్తున్నాయి.వయసైపోయిన వారిలో మగవారికంటే ఆడవా రే ఎక్కువ నిర్లక్ష్యానికి గురవు తున్నారట.వయసుమళ్లిన ఆడవారు మానసికంగా కుంగి పోతున్నారేతప్పసమస్యచెప్పు కోలేరు. ఇదే వాస్తవం. ధైర్యం చేసి చెప్పినా వినేవారుఎవరు? ముసలివారి కోసంప్రత్యేకప్రభు త్వ పథకాలు, చట్టాలున్నట్లు ఎవరికి తెలుసు..? మనుషుల మనసుల్లో వస్తున్న మార్పు ల తో వృద్ధాశ్రమాలు పుట్టుకొ స్తున్నాయి. ఈ ఆశ్రమాల్లో వసతులున్నాయేమో.. తప్ప మానసిక ఆనందం లేదు.నేటి బాలలే రేపటి పౌరులు. మరి నేటి పౌరులే రేపటి వృద్ధులు కదా.ఈ చిన్న విషయం మరిచి పోయిఎందుకుతల్లిదండ్రులను పట్టించుకోవట్లేదు. రేపటి రోజు న.. మనమూ వృద్ధులమే.మ న భాష యాసఅన్నీనేర్చుకున్న వి తల్లి నుంచే. 'దిల్లీకి రాజైనా తల్లికి కొడుకే' అని గట్టిగాచెప్పే మన దేశంలో వృద్ధాప్యంలోకి వెళ్లిన తల్లినిఎందుకలాదూరం గా ఉంచుతున్నాం. ఆలోచన తీరులో ఎందుకీ మార్పు?ఇప్ప టి వాళ్లకు వృద్ధులను విహార యాత్రలకు తీసుకెళ్లాలంటే మహా చిరాకువారిపై ప్రభుత్వం నిషేధం విధించినట్లు చేస్తు న్నారు పిల్లలు. కాస్త వారిని బయటకు తీసుకెళ్తేనేగా ప్రశాం తత. చిన్నప్పుడు మీరు ఏడు స్తుంటే.మీ సంతోషం కోసం ఎన్ని మైళు ఎత్తుకుని తీసుకె ళ్లారో ఒక్కసారి గుర్తు చేసు కోండి.

## మోడెం వంశీని కోచ్ రాంరెడ్డిని అసోసియేషన్ సభ్యులను అభినందించిన భద్రాచలం ఎమ్మెల్యే

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్



**భద్రాచలం,అక్టోబర్ 21(అఖండభూమి):** భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు మోడెం వంశీని,సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవి రామిరెడ్డిని,జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులను, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఏజెన్సీ ప్రాంతంలో నిరుపేద గిరిజనుడైన ఆదివాసి ముద్దుబిడ్డ మోడెం వంశీ ఇండియాకు బంగారు పతకాలు సాధించి ఇండియా కీర్తి ప్రతిష్టలను పెంచడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. అంతేకాకుండా అనునిత్యం వెనకుండి వంశీకి శిక్షణ ఇచ్చిన భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డిని కూడా అభినందించడం జరిగింది.అంతేకాకుండా వంశీకి అంతర్జాతీయ స్థాయి పోటీలకు వెళ్ళటానికి,రాను పోను విమాన ఖర్చులకు గాను, మరియు ఇతర ఖర్చులకు గాను,పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులైన భోగాల శ్రీనివాస్ రెడ్డి, జీవి రామిరెడ్డి,డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, మహంతి వెంకటకృష్ణాజీ, వీళ్లు వంశీకి సహాయం చేయడం జరిగింది.కావున పవర్ లిట్టింగ్ అసోసియేషన్ సభ్యులను కూడా ఎమ్మెల్యే అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భోగాల శ్రీనివాస్ రెడ్డి,(జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు)జీవి రామిరెడ్డి ( జిల్లా జనరల్ సెక్రెటరీ ) డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ (జిల్లా వైస్ ప్రెసిడెంట్)మహంతి వెంకటకృష్ణాజి (జిల్లా కోశాధికారి)నవాబ్, భీమవరపు వెంకటరెడ్డి,తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఐకెపి కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**సూర్యాపేట, అక్టోబర్ 21,(అఖండ బూమి):** ఐకెపి కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని 12వ వార్డు వార్డు కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీను అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో సోమవారం పిల్లలమర్రి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఐకెపి 2 కేంద్రాన్ని ను ప్రారంభించి మాట్లాడారు ప్రతి ఒక్క రైతు ఐకెపి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు. రైతులు ధాన్యాన్ని మిల్లులకు తీసుకెళ్లి గిట్టుబాటు ధర రాక ఇబ్బందులు పడవద్దని రైతుల కోసమే ఐకెపి కేంద్రాలను పెట్టారని అన్నారు.ప్రభుత్వం ఇచ్చే 500 రూపాయలను బోనస్ గా పొందాలని ఎలాంటి అవకతవకలు జరగకుండా రైతుల వద్ద నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బాల్యంలో సంఘ బంధం 2 అధ్యక్షులు ప్రవంతి, సిఆర్ పి మేకల సుజాత, ఏపీఎం వెంకయ్య, సిసి సైదులు,మాజీ ఎంపిటిసి రాపర్తి శ్రీనివాస్, సయ్యద్ సాదిక్, కొండ వెంకన్న, కోడి నాగరాజ్, చెరుకుపల్లి కృష్ణ, జేర్రిపోతుల లింగయ్య, చెరుకుపల్లి హరిబాబు, ఐకెపి కేంద్రం అధ్యక్షురాలు కే మంజుల, సభ్యులు కోటమ్మ, నాగమణి, అలివేలు, జేర్రిపోతుల నాగమణి, బాల్యంలో ఐకెపి1 అధ్యక్షురాలు మామిడి లావణ్య, సభ్యులు మామిడి వెంకటమ్మ, మంగమ్మ, మాధవి, రైతులు ప్రభాకర్, బుచ్చి రాములు, ముత్యాలు, మున్న, వెంకన్న, సోమ్లా నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## బ్లాంకెట్ హాలును పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి



**సూర్యాపేట, అక్టోబర్ 21,(అఖండ బూమి):** సూర్యాపేట పట్టణ ప్రజలు బ్లాంకెట్ హాల్ ను సద్వినియోగం చేసుకోవాలని మాజీమంత్రి సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో 60 ఫీట్ రోడ్ లో గౌస్ టైం హౌస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టార్ బ్లాంకెట్ హాల్, లగ్జరీ రూమ్స్ ను ప్రారంభించి వారు మాట్లాడారు సూర్యాపేట పట్టణ ప్రజలు బ్లాంకెట్ హాల్ ను, లగ్జరీ రూమ్స్ ను అందరికీ అందుబాటులో ఉండే సరసమైన ధరలకే అందించడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. 500 మంది కూర్చునే విధంగా బ్లాంకెట్ హాలు ఏర్పాటు చేశారని సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు లగ్జరీ ఏసి రూమ్స్ 24 గంటలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అంజద్ అలీ, కుమ్మరికుంట్ల వేణు,సాజిద్ ఖాన్, రావుల రాంబాబు, మొబైల్ షాప్స్ యూనియన్ సభ్యులు నర్సింగ్ సూరి, మడుగుల జయప్రకాష్, బండి శ్రీనివాస్, చల్ల గిరిప్రసాద్, బత్తుల శశిధర్, చల్ల శశిధర్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పెట్టని కొడుకులు

### ముగ్గురు కొడుకులు ఉన్న వీధిన పడిన వృద్ధుడు

### తిండి లేక అవస్థలుపడుతున్న తండ్రి



**సూర్యాపేట, అక్టోబర్ 21,(అఖండ బూమి):** పెన్ పహాడ్ మండలం లింగాల కు చెందిన మామిడి అంజయ్య గౌడ్ కొద్ది వ్యవసాయం తో పాటు కల్లుగీత పనిచేసే వాడు. తన భార్య 3 సంవత్సరాల క్రితం చనిపోయింది. పెద్ద కొడుకు టీచర్, రెండో కొడుకు కూలి పని చేస్తాడు, మూడో కొడుకు కానిస్టేబుల్ గా పనిచేస్తున్నారు. కలెక్టర్ కి ఎన్ని సార్లు పిర్యాదు చేసిన ఫలితం లేదని ఆరోపిస్తున్నాడు. ప్రస్తుతం సూర్యాపేట ఎల్ ఐ సీ ఆఫీస్ ప్రక్కన అఫార్ట్ మెంట్ వద్ద వృద్ధుడు రోడ్డు వెంట పడుకొన్నాడు. న్యాయం జరగాలని స్థానికులు పేర్కొంటున్నారు.

## సిఐటియు బీడీ టేకేదార్ యూనియన్ నుండి బి ఎల్ టి యు బీడీ టేకేదార్ యూనియన్ లో చేరిక




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21, (అఖండ భూమి):** నేడు కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రం లో ఉన్న టెలిఫోన్(ఓకే డిపి)సెంటర్ లో బీడీ టేదార్లు, బి ఎల్ టి యు టీయూ, రాష్ట్ర నాయకులు, నగరపు యెల్లయ్య ,ఆద్వర్యంలో, సిఐటియు బీడీ టేకేదార్ యూనియన్ నుండి, ,టేకేదార్ యూనియన్, లో ,ప్రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యస్, సిద్దిరాములు, రాష్ట్ర నాయకులు, యం, ఆంజనేయులు, సమక్షంలో,15బిచేరడం జరిగింది, బిఎల్ టీయూ, బీడీ టేకేదార్ యూనియన్ చేసే పోరాటకు ఆకర్షితులై బిఎల్ టీయూ లో చేరడం జరిగింది, చేరిన వారిలో బల్ల,శివాజీ, శంకర్,,చౌకి దశరతం,నక్క,జ్ఞనేశ్వర్,జగదీష్, బాల్ రాం,సందిప్,జానీ తు,శ్రీ తు జి బ్బు న్ కాంత్,తదితరులు చేరిన ఇన్ వారిలో ఉన్నారు,

## శాంతియుత సమాజమే పోలీసుల లక్ష్యం



### పటిష్టమైన శాంతిభద్రతలతోనే అభివృద్ధి సాధ్యం: జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ ఐఏఎస్

### విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు మరువలేనివి ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,అక్టోబర్ 21(అఖండభూమి):** విధి నిర్వహణలో దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం(ఫ్లాగ్ డే)ను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించిన జిల్లా పోలీసులు.సోమవారం హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీస్ అమరవీరుల దినోత్సవం(ఫ్లాగ్ డే) ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ ఐఏఎస్ పాల్గొన్నారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ కలెక్టర్ ను ఆహ్వానించిన అనంతరం పెరేడ్ కమాండర్ లాల్ బాబు ఆధ్వర్యంలోని సాయుధ దళ పోలీసులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సంఘవిద్రోహశక్తులచే పోరాడి చనిపోయిన పోలీస్ పోలీసు అమర వీరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు.ప్రజల సంరక్షణ కోసం పోలీస్ వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని,శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ,ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే స్పందించి ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించడంలో ఎల్లప్పుడు పోలీస్ శాఖ ముందు ఉంటుందని అన్నారు.శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని,మన రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందడానికి పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉండటమే ప్రధాన కారణమని అన్నారు.అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ... పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసులకు సోమవారం శ్రద్ధాంజలి ఘటించడం జరుగుతుందని తెలిపారు.ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని,శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం నిరంతరం కాపలా కాస్తుంటారాని ఎండ,వాన,పగలు,రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగల్ని కూడా త్యజించి,ప్రజల కోసం శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలని సైతం పణంగా పెట్టి సంఘ విద్రోహశక్తులచే పోరాడి వీరమరణం పొందిన పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి,గౌరవం చూపించడం మనందరి బాధ్యత అని తెలిపారు.అక్టోబర్ 21 అంటే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం.1959లో చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పిగొట్టిన రోజు ఇదని తెలిపారు.ఈ సమరంలో 10 మంది జవాన్లు అమరులయ్యారని,1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులోని అక్షయచిన్ ప్రాంతంలో సుమారుగా 16,000 అడుగుల ఎత్తులో తీవ్రమైన చలిలో కాపలా కాస్తున్న సిఆర్‌పిఎఫ్ జవాన్లు, దురాక్రమణకు ప్రయత్నించిన చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి వీర జవాన్లు ప్రాణాలర్పించడం జరిగిందని తెలిపారు.అప్పటినుంచి దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరించుకుంటూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్నామని తెలిపారు.పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటే అభివృద్ధి ప్రతి ఒక్కరికి చేరుతుంది అనడానికి మన రాష్ట్రమే నిదర్శనం.పోలీసుల త్యాగాల ద్వారా ఎన్నో దశాబ్దాలుగా భౌతిక రక్షణ నుండి,సామాజిక రుగ్మతలను పారద్రోలడం వరకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ కార్యదీక్షతో,సేవాభావంతో పని చేస్తుందని అన్నారు.విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసుల త్యాగాలు వెల కట్టలేనివి చెప్పారు.అమర వీరులయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31 జాతీయ ఐక్యతా దినోత్సవం వరకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం ఈ సంవత్సర కాలంలో దేశవ్యాప్తంగా తీవ్రవాదులు,సంఘ విద్రోహక శక్తుల చేతుల్లో అమరులయిన 214 మంది పేర్లను అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి. సాయి మనోహర్ చదివి వినిపించారు.అనంతరం జిల్లా కలెక్టర్,ఎస్పీలతో పాటు అక్కడ పాల్గొన్న అధికారులంతా అమరవీరుల స్తూపానికి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.సాయి మనోహర్,డిఎస్పీలు చంద్రభాను,రెహమాన్,మల్లయ్యస్వామి,రవీందర్ రెడ్డి,సతీష్ కుమార్,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ మరియు సీఐలు,ఆర్ఐలు,ఎస్సైలు,పోలీస్ కార్యాలయ సిబ్బంది,స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి మహిళా బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలి




### కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**సూర్యాపేట, అక్టోబర్ 21(అఖండ బూమి):** ప్రతి సంవత్సరం విధిగా 35 సంవత్సరాలు నిండిన మహిళలందరూ బ్రెస్ట్ క్యాన్సర్ పరీక్షలు తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సూచించారు. సోమవారం బ్రెస్ట్ క్యాన్సర్ పై మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో చేపట్టిన అవగాహన 2 కె కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రెస్ట్ క్యాన్సర్ అనేది అంటువ్యాధి కాదని దీనిని గురించి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన తెలిపారు. ప్రాథమిక స్థాయిలోనే దీనిని గుర్తించడం ద్వారా నివారించుకునే అవకాశం ఉందని అన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్ అనేది కొందరికే కాదని ఎవరికైనా రావచ్చునని కనుక విధిగా 35 సంవత్సరాల నుండి మహిళ విధిగా ప్రభుత్వ ఆసుపత్రులలో స్క్రీనింగ్ టెస్ట్ , మెమోగ్రామ్ ఉచితంగా చేస్తున్నట్లుతెలిపారు. అనంతరం మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయలత మాట్లాడుతూ. 1985 అక్టోబర్ నుండి, నేషనల్ బ్రెస్ట్ క్యాన్సర్ ఫౌండేషన్ ద్వారా బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన నెలగా నిర్వహిస్తోందన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్కు ఐదు రకాల ట్రీట్మెంట్లు ఉంటాయని, మామూలుగా అయితే సర్జరీయే ట్రీట్మెంట్ అని అయితే క్యాన్సర్ దశలను బట్టి కీమోథెరపీ, రేడియేషన్ వంటి ట్రీట్మెంట్లు చేస్తారు. వాటి తోపాటు హార్మోన్ థెరపీ, టార్గెట్ థెరపీ అనే సిస్టమిక్ ట్రీట్మెంట్లు ఉంటాయని చెప్పారు. మెడికల్ కళాశాల నుంచి మినీ ట్యాంక్ బండ్ వరకు నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రీకాంత్ భట్, సత్యనారాయణ, రమేష్, యశ్వంత్, ఈశ్వరమ్మ, రాకేశ్ చంద్ర, పావని, రూత్, సునీత, భూలక్ష్మి లు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి



### బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్






**బెల్లంపల్లి అక్టోబర్ 21 అఖండ భూమి:** సోమవారం రోజున మందమర్రి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చిన బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ పోలీస్ గౌరవవందనం తీసుకుని,వివిధ సంఘటనలో తీవ్రవాదులతో , అసాంఘిక శక్తులచే పోరాడి అసువులు బాసిన అమరవీరుల పేర్లను స్మరించుకుంటూ వారి జ్ఞాపకార్థం వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ, అనంతరం అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛము ఉంచి,అధికారులు,సిబ్బంది నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ%ా%పోలీస్ అమరవీరుల త్యాగలు మరువలేనివని,విధి నిర్వహణలో తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేసిన పోలీసులను స్మరిస్తూ అమరవీరులకు నివాళు లర్పించడం జరిగింది.పోలీసు అమరవీరుల వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటామనీ,దేశ రక్షణలో ప్రాణం కంటే విధి నిర్వహణ గొప్పదని చాటిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు.సంస్మరణ దినోత్సవం రోజున మృతి చెందిన పోలీసు కుటుంబాల సభ్యులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.తీవ్రవాదం ఎక్కువగా ఉన్న సమయం లో అమరులు చేసిన ప్రాణత్యాగాల ఫలితంగా ఈ రోజు మనం స్వేచ్ఛగా ఉన్నామని,వారి పోరాట పటిమను కొనసాగించాల్సిన అవసరం ఉన్నదని ఈ సందర్భంగా ఎసిపి అన్నారు. ఈ కార్యక్రమం లో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, బెల్లంపల్లి సబ్ డివిజన్ సిఐ లు,ఎస్ఐలు,మందమర్రి సర్కిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అనంతరం మందమర్రి పోలీస్ స్టేషన్ క్వార్టర్స్ ఆవరణలో వాలీబాల్ కోర్టు ప్రారంభం పోలీస్ అమరవీరల సంస్మరణ దినోత్సవం మందమర్రి పోలీస్ స్టేషన్ క్వార్టర్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన వాలీబాల్ కోర్టు బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ ప్రారంభించి,సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో వాలీబాల్ ఆడారు.మానసిక ఉల్లాసానికి క్రీడలు చాలా ముఖ్యమని ఈ సందర్భంగా ఎసిపి అన్నారు.

## పెదపాడులో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మించాలి వైసీపి నాయకుడు బాలరాజు



**అల్లూరి జిల్లా. డుంబ్రిగుడ. అక్టోబర్ 21. (అఖండ భూమి ):** మండలంలోని కొర్రా పంచాయతీ పెదపాడు పివిటిజి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మించాలని వైసీపి మండల నాయకుడు ఎస్. బి. బాలరాజు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో కలసి మాట్లాడుతూ గ్రామంలో వీధి కాలువలు, సీసీ రోడ్లు లేకపోవడంతో వర్షాలు కురిసినప్పుడు మురుగు నీరు అంతా వీధుల్లో నిలువ ఉండి పోవడంతో పలు రకాల వ్యాధులు వ్యాప్తి చెందడంతో గ్రామస్తులు అనారోగ్యలకు గురతున్నారని ఆయన అన్నారు.

## త్వరలోనే కరీంనగర్‌లో ఈఎస్ఐ ఆస్పత్రి



జిల్లాలో ఈఎస్ఐ ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు (సోమవారం) కేంద్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ మన్సూక్ మాండవీయను కోరారు. న్యూఢిల్లీలో మన్సూక్ మాండవీయను కలిసిన బండి సంజయ్ కరీంనగర్ జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. కరీంనగర్ జిల్లా కేంద్రం మెడికల్ హబ్‌గా మారిందని బండి సంజయ్ తెలిపారు. ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి అత్యధిక మంది ప్రజలు వైద్యం కోసం కరీంనగర్‌కు విచ్చేస్తున్నారని తెలిపారు. ఉత్తర తెలంగాణలో బీడీ కార్మికులు, నేత కార్మికులు సహా వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంఖ్య అధికంగా ఉందని చెప్పారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ జిల్లాలో ఈఎస్ఐ ఆస్పత్రిని ఏర్పాటు చేయడంతో తమ ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతోందని అన్నారు. బండి సంజయ్ విజ్ఞప్తికి సానుకూలంగా మన్సూక్ మాండవీయ స్పందించారు. కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సూక్ మాండవీయ అతి త్వరలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుపై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని బండి సంజయ్ తెలిపారు.

# చిరు మూవీ... బేబమ్మ క్లారిటీ ఇచ్చింది!



మెగా హీరో వైష్ణవ్ తేజ్ తో ఉప్పెన సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి శెట్టి. మెగా హీరో వైష్ణవ్ తేజ్ తో ఉప్పెన సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి శెట్టి. ఆ సినిమాలో కృతి పోషించిన బేబమ్మ పాత్రకు మంచి స్పందన వచ్చింది. అందంతో పాటు అభినయం తో మెప్పించింది అంటూ విమర్శకులు ప్రశంసలు కురిపించారు.

ఆ సినిమా తర్వాత టాలీవుడ్ లో కృతి శెట్టి వరుసగా సినిమాలు చేసింది. అందులో ఎక్కువ శాతం సినిమాలు నిరాశపరచడంతో టాలీవుడ్ లో ఆఫర్లు తగ్గాయి. దాంతో తమిళ, మలయాళ సినిమాల్లో ఈ అమ్మడు నటిస్తోంది. తాజాగా మలయాళ మూవీ 'అజయంతే రందం మోషణం' లో టొవినో థామస్ తో కలిసి నటించింది. వచ్చే నెల 12న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆ సినిమా ప్రమోషన్ లో భాగంగా కృతి శెట్టి ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. తెలుగు సినిమా ఇండస్ట్రీకి మరియు మలయాళ సినిమా ఇండస్ట్రీకి మధ్య ఉన్న తేడాను చెప్పుకొచ్చింది. అలాగే చిరంజీవి సినిమాలో వచ్చిన ఆఫర్ ను తిరస్కరించినట్లుగా వస్తున్న వార్తలపై కూడా ఆ ఇంటర్వ్యూలో కృతి శెట్టి స్పందించింది. అజయంతే రందం మోషణం సినిమాలో మూడు ఇంటర్ కనెక్టడ్ టైమ్ ల కథను చూపించడం జరిగింది. సినిమా కోసం పని చేసిన ప్రతి ఒక్కరు చాలా కష్టపడ్డారు. విజువల్స్ చాలా అద్భుతంగా ఉంటాయి. ఇండస్ట్రీకి వచ్చిన తక్కువ సమయంలోనే ఇలాంటి ఒక గొప్ప మూవీలో, పెద్ద సినిమాలో నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఒక పల్లెటూరి అమ్మాయిగా నేను ఈ సినిమా ద్వారా కనిపించబోతున్నాను. మలయాళం నేర్చుకోవడం కోసం చాలా కష్టపడ్డాను. టొవినో థామస్ నాకు భాష నేర్చుకోవడంలో చాలా సహాయం చేశాడు. నాని టాలీవుడ్, కోలీవుడ్ లో పోల్చితే మలయాళ సినిమాలకు కాస్త ఎక్కువ సమయం వర్క్ చేయాల్సి ఉంటుంది. ఈ సినిమా షూటింగ్ ప్రారంభం అయిన కొత్తలో చాలా ఇబ్బంది పడ్డాను. కొన్ని సార్లు నిద్ర లేకుండా షూటింగ్ చేసిన సందర్భాలు ఉన్నాయి. ఎంత నిద్ర లేకుండా షూటింగ్ చేసినా కూడా యూనిట్ సభ్యులు అంతా కూడా చాలా యాక్టివ్ గా ఉండేవారు. వారితో అలవాటు పడేందుకు నేను చాలా రోజులు కష్టపడాల్సి వచ్చిందని కృతి శెట్టి చెప్పుకొచ్చింది. ఆ మధ్య చిరంజీవి నటిస్తున్న ఒక సినిమాలో కృతి శెట్టికి అవకాశం వచ్చిందని, కానీ ఆమె ఆ ఆఫర్ ను తిరస్కరించిందనే వార్తలు వచ్చాయి. వాటి పై తాజా ఇంటర్వ్యూలో కృతి శెట్టి స్పందించింది. చిరంజీవి గారితో సినిమా ఆఫర్ వచ్చిందని, నేను తిరస్కరించాను అంటూ వచ్చిన వార్తలు పూర్తిగా అవాస్తవం. అసలు చిరు గారి సినిమా కోసం నన్ను ఏ ఒక్కరు సంప్రదించలేదు. అలాంటి ఆఫర్ వస్తే తప్పకుండా చేసేందుకు సిద్దంగా ఉంటాను. మంచి సినిమాలు చేయాలని ఎప్పుడూ కోరుకుంటూ ఉంటానని పేర్కొంది.

# సమంత.. సుక్కుకు ఊహూ అనలేదట



లెక్కల మాస్టర్ సుకుమార్ దర్శకత్వంలో ఐకాన్ స్టార్ అల్లుఅర్జున్ రష్మిక జంటగా నటించిన సూపర్ హిట్ చిత్రం పుష్ప. 2021లో విడుదలై ఈ చిత్రం దేశవ్యాప్తంగా ఘన విజయాన్ని సాధించింది. ఇండియన్ బాక్సాఫీస్ను షేక్ చేసింది. ముఖ్యంగా సమంత ఊ అంటావా మావా.. ఐటెం సాంగ్ సినిమాకే హైలెట్గా నిలిచింది. అలా ఈ చిత్రం అల్లు అర్జున్ సమంత ఇండియా వైడ్గా ఫుల్ క్రేజ్ తెచ్చిపెట్టింది. ఇకపోతే ప్రస్తుతం మేకర్స్ పుష్ప-2 సీక్వెల్ను తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటోందీ చిత్రం. రీసెంట్గా విశాఖపట్నంలో కథానాయకుడి పరిచయ సన్నివేశాలు సాంగ్ను భారీ సెట్లో చిత్రీకరించారు. ప్రస్తుతం మరో షెడ్యూల్ కోసం సిద్ధమవుతోంది. అయితే సీక్వెల్లో సుకుమార్ ఓ స్పెషల్ సాంగ్ ప్లాన్ చేశారని టాక్ వినిపిస్తోంది. ఐటెమ్ సాంగ్ కోసం సమంతను సంప్రదించగా ఆ ఆఫర్ను సామ్ తిరస్కరించిందంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో తెగ వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న ఆరోగ్య పరిస్థితి బిజీ షెడ్యూల్ కారణంగా ఆ అవకాశాన్ని తిరస్కరించినట్లు ప్రచారం సాగుతోంది. అయితే తాజాగా ఈ వార్తలపై ఎట్టకేలకు సమంత టీమ్ స్పందించింది. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని కొట్టి పారేసింది. అవన్నీ అవాస్తమేనని స్పష్టతనిచ్చింది. పుష్ప-2లో స్పెషల్ సాంగ్ కోసం సుకుమార్ కానీ మూవీటీమ్ కానీ సమంతను సంప్రదించనేలేదని తేల్చి చెప్పింది. ఇకపోతే సమంత రీసెంట్గా మయోసైటిస్ అనే ఆటోఇమ్యూనిటీ వ్యాధి బారిన పడిన సంగతి తెలిసింది. ఇప్పుడిప్పుడే ఆ వ్యాధి నుంచి కోలుకుంటోంది. ఓ వైపు చికిత్స అందుకుంటూనే మరోవైపు షూటింగ్లలో పాల్గొంటోంది. ప్రస్తుతం ఆమె ముంబయిలో సిటాడెల్ వెబ్ సిరీస్ చిత్రీకరణలో పాల్గొంటోంది. దీంతో పాటు త్వరలోనే విజయ్ దేవరకొండ సరసన ఖుషి సినిమా షూటింగ్లోనూ రీ జాయిన్ కానుంది. కాగా సామ్ నటించిన శాకుంతలం సినిమా రిలీజ్ ఇటీవలే వాయిగా పడింది. ఈ చిత్రం ఏప్రిల్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. గుణశేఖర్ దర్శకత్వం వహించిన ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలే నెలకొన్నాయి.

# పుష్ప 2 లేటెస్ట్ అప్డేట్..



%పుష్ప.. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ టాలెంటెడ్ యాక్టర్ అల్లు అర్జున్ లాంటి క్రేజీ కాంబోలో వచ్చిన సినిమా. పుష్ప -1 ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ ఒక్క సినిమాతో అల్లు అర్జున్ పాన్ ఇండియా స్టార్ గా మారిపోయాడు. లెక్కల మాస్టారు తెరకెక్కించిన ఈ మూవీ నార్త్ లోనూ సూపర్ డూపర్ హిట్ అయింది. ప్రస్తుతం పుష్ప -2 పై భారీగా అంచనాలు నెలకొన్నాయి. అందుకే బన్నీ కూడా మరో కొత్త ప్రాజెక్టు ఏదీ ప్రకటించకుండా పుష్ప 2 కోసమే తన మొత్తం సమయాన్ని కేటాయిస్తున్నాడు. పుష్ప 2 సినిమా అప్డేట్ కోసం ఫ్యాన్స్ ఎంతో ఆత్రుతగా వెయిట్ చేస్తున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్ టీజర్ ఎప్పుడెప్పుడు రిలీజ్ చేస్తారా అని చాలా ఎదురు చూస్తున్నారు. అయితే ఇప్పుడు పుష్ప 2 నుండి ఓ అప్డేట్ వచ్చింది. ఈ సినిమాను ఎప్పుడు రిలీజ్ అవనుందో చెప్పేసినట్లు తెలుస్తోంది. షూటింగ్ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ప్రమోషన్స్ అన్నీ పూర్తి చేసుకుని పుష్ప 2 రిలీజ్ కావాలంటే నెక్ట్స్ ఇయర్ అవుతుందట. అంటే 2024 సమ్మర్ లో ఇంకా క్లారిటీగా చెప్పాలంటే 2024 మార్చి 2వ తేదీన పుష్ప 2 మూవీ రిలీజ్ చేసేందుకు మూవీ టీమ్ సన్నాహాలు చేస్తోందట. షూటింగ్ కు ఎంత సమయం అవసరమో పోస్టు ప్రొడక్షన్ ప్రమోషన్స్ కు అంత సమయం పట్టేలా ఉందని టాక్ నడుస్తోంది. అలాగే పుష్ప 2 టీజర్ కోసం.. ఈ ఏడాది ఏప్రిల్ వరకు ఆగాల్సిందేనని ఇప్పటికే మూవీ టీమ్ హింట్ ఇచ్చింది. బన్నీ పుట్టిన రోజు సందర్భంగా పుష్ప 2 మేకర్స్ ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఇవ్వనున్నట్లు సమాచారం. పుష్ప 2 మూవీ ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటోంది.

# ప్రభాస్ ఫ్యాన్స్ కి కొత్త టెన్షన్...



మోడల్గా కెరీర్ను ఆరంభించి హీరోయిన్గా మారిన అందాల భామ కృతి సనన్... బాలీవుడ్ లో వరుసగా స్టార్ హీరో సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది. మహేశ్ బాబు హీరోగా నటించిన 'వన్: నేనొక్కడినే' తో సినీ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చారు. 'దిల్ వాలే' 'లూకా చప్పీ' 'మిమి' వంటి చిత్రాలతో ప్రేక్షకులను అలరించారు. అనంతరం బాలీవుడ్ నుంచి వరుసగా అవకాశాలు రావడంతో అక్కడే సినిమాలు చేస్తూ స్థిరపడిపోయారు. ఇక ఈ భామకు గత ఏడాది నుంచి అవకాశాలు ఉన్నా కలిసి రావడం లేదని చెప్పాలి. కృతి నటించిన లాస్ట్ 4 మూవీస్ బాక్స్ ఆఫీస్ వద్ద బోల్తా పడ్డాయి. టైగర్ ష్రాఫ్ తో 'హీరో పంతి-2' అక్షయ్ కుమార్ తో బచ్చన్ పాండే వరుణ్ ధావన్ తో బెడియ ఇక కార్తిక్ ఆర్యన్ తో షెహజాదా సినిమాల్లో నటించింది.

ఈ సినిమాలు అన్ని బాక్స్ ఆఫీస్ వద్ద భారీ పరాజయం మూటగట్టుకున్నాయి. దీంతో కృతి సనన్ కెరియర్ పై భారీ ఎఫెక్ట్ పడినట్లే చెప్పాలి. ఈ భామ నటించిన చిత్రాలన్నీ బాక్స్ ఆఫీస్ వద్ద ఫ్లాప్ గా నిలవడంతో ఐరన్ లెగ్ గా భావిస్తున్నారు. ఇప్పుడు ఇది ఇలా ఉంటే... ప్రభాస్ ఫ్యాన్స్ తెగ ఆందోళన చెందుతున్నారు. ప్రభాస్ కృతి సనన్ ముఖ్యపాత్రల్లో నటిస్తున్న తాజా సినిమా 'ఆది పురుష్'. బాలీవుడ్ టాప్ డైరెక్టర్ ఓం రౌత్ తెరకెక్కిస్తున్న ఈ పాన్ ఇండియన్ చిత్రంలో సైఫ్ అలీ ఖాన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇందులో ప్రభాస్ శ్రీ రాముడిగా నటిస్తుండగా సైఫ్ రావణుడిగా కనిపించనున్నాడు. కృతి సనన్ సీతగా కనిపిస్తోంది.


సన్నీ సింగ్ కూడా కీలక పాత్ర పోషిస్తున్నాడు. అయితే ఈ సినిమా కూడా కృతి లెగ్ ఎఫెక్ట్ తో బాక్స్ ఆఫీస్ వద్ద పోతుందా అని టెన్షన్ పడుతున్నారు. అయితే ఈ సినిమా టీజర్ కూడా ప్రేక్షకులను తీవ్ర నిరుత్సాహానికి గురిచేసింది. ఈ మూవీ టీజర్ సోషల్ మీడియాలో దారుణమై ట్రోలింగ్ కు గురయ్యింది. పెద్ద సంఖ్యలో నెగెటివ్ కామెంట్స్ వచ్చాయి. సినిమాలో వాడిన వీఎఫ్ఎక్స్ చాలా దారుణంగా ఉన్నాయంటూ కామెంట్లు వచ్చాయి. పిల్లలు చూసే కార్టూన్ ప్రోగ్రామ్ గా ఉందంటూ జనాలు ట్రోల్ చేశారు. ఇక ఆది పురుష్' జూన్ 16 2023న విడుదల కానుంది. చూడాలి ఈ భామ ఆది పురుష తో హిట్ కొడుతుందో లేదో!

# 'కీ డివోర్స్ స్టాటిస్టిక్స్'తో ఏం చెప్పిందంటే!




టాలీవుడ్ అగ్ర నటి సమంత అభిమానుల కోసం కుదిరిన ప్రతిసారీ సమయం కేటాయిస్తుంటారు. సోషల్ మీడియా వేదికగా చాటింగ్ చేస్తుంటారు. ఫ్యాన్స్ అడిగిన ప్రశ్నలకు ఆసక్తికర సమాధానాలు ఇస్తుంటారు. అప్పుడప్పుడు నెటిజన్లు ఆకతాయి ప్రశ్నలు వేస్తుంటారు. అలాంటి సమయంలో సహనాన్ని కోల్పోతే ధీటుగా సమాధానం ఇస్తారు సామ్. తాజాగా అలాంటి ఘటనే సామ్కు ఎదురైంది.. 'మళ్లీ పెళ్లిపై మీరెందుకు ఆలోచించకూడదు?' అని తాజాగా ఓ నెటిజన్ ప్రశ్నించగా ఆమె స్పందించారు. విడాకులకు సంబంధించిన లెక్కల్ని చూపిస్తూ.. ఈ లెక్కల ప్రకారం అది బ్యాడ్ ఇన్వెస్ట్మెంట్ అని పేర్కొని దానికి స్మైలీ ఎమోజీ జోడించారు. 'కీ డివోర్స్ స్టాటిస్టిక్స్' పేరుతో సమంత షేర్ చేసిన ఇమేజ్లో.. 2023లో.. మొదటి పెళ్లి విడాకులు 50 శాతం ఉండగా, రెండో, మూడోసారి పెళ్లిళ్ల విడాకులు 67 శాతం, 73 శాతంగా ఉంది. స్త్రీ, పురుషుల విషయంలోనూ ఈ రేటింగ్ ఇలానే ఉందట" అని పేర్కొన్నారు. మరో నెటిజన మీరు దేవుడిని నమ్ముతారా? అంటే నమ్ముతానని సమంత చెప్పారు. మనం గురించి మనకు బాగా తెలుసని అనుకుంటాం. అదే సమయంలో కొన్ని సర్ప్రైజ్లు జరుగుతుంటాయి. దీనిపై మీ అభిప్రాయం ఏంటని అడగగా.. అవును.. కొంత మంచి, కొంత చెడు ఉంటుంది. ఆరెండు ఉంటేనేగా మన జీవితం యునీక్గా ముందుకెళ్తుంది' అని చెప్పారు. రానున్న సంవత్సరం ఎలా ఉండాలని కోరుకుంటున్నారు అన్న ప్రశ్నకు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నా" అని అన్నారు.

# రావు రమేష్ ప్రధాన పాత్రలో 'మారుతి నగర్ సుబ్రమణ్యం'



వైవిధ్యమైన నటనను ప్రదర్శిస్తూ తనకి తానే పోటీగా, ఒక పాత్రకి, ఇంకో పాత్రకి సంబంధం లేకుండా వెరైటీ పాత్రలతో దూసుకు వెళుతున్న నటుడు రావు రమేష్. సినిమా ఫలితంతో సంబంధం లేకుండా అందులో రావు రమేష్ ఉంటే చాలు అతని పాత్ర, డైలాగులు ప్రేక్షకుడికి గుర్తిండిపోయే విధంగా నటించే రమేష్ ఇప్పుడు 'మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం' సినిమాలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు.తెలుగులో వైవిధ్యమైన నటులు ప్రస్తుతం ఎవరైనా వున్నారు అంటే అది ఒక్క రావు రమేష్ మాత్రమే అని చెప్పొచ్చు. కామెడీ, సీరియస్, భావోద్వేగాలు ఎటువంటివైనా తనకి తానే సాటి అనిపించుకున్న రావు రమేష్ గురించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవసరం లేదు. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో అత్యంత ప్రతిభావంతుడైన నటుడు. తండ్రికి తగ్గ తనయుడిగా, తనదైన శైలిలో డైలాగ్ లు చెపుతూ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నారు. అందుకనే రావు రమేష్ ఎంపిక చేసుకునే పాత్రలు చూస్తే అవన్నీ ఒకదానితో ఒకటి సంబంధం లేకుండా అన్నీ వెరైటీగా ఉంటాయి. ఇంకో ఆసక్తికర విషయం ఏంటంటే అతను నటించే సినిమా ఫలితం ఎలా వున్నా రావు రమేష్ పాత్రలు ఎప్పుడూ ఫెయిల్ అవలేదు, అవి ఎప్పుడూ హిట్ అవుతూ వచ్చాయి. అటువంటి నటుడు ఇప్పుడు ఓ సినిమాలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. రావు రమేష్ టైటిల్ పాత్రలో 'మారుతి నగర్ సుబ్రమణ్యం' అనే సినిమా చిత్రీకరణ పూర్తి చేసుకుందని తెలిసింది. ఇందులో అతను ప్రధాన పాత్రలో కనపడతారని, సినిమా నేపథ్యం అంతా అతని పాత్ర చుట్టూ తిరుగుతూ ఉంటుందని తెలిసింది. అతనికి జోడీగా ఇంద్రజ ఒక కీలక పాత్రలో నటిస్తోంది. 'హ్యాపీ వెడ్డింగ్' ఫేమ్ లక్షణ్ కార్య ఈ చిత్రానికి దర్శకుడు. సినిమా అంతా వినోదాత్మకంగా వుండే ఈ సినిమా మొత్తం చిత్రీకరణ పూర్తి అయిందని చిత్ర నిర్వాహకులు ఒక ప్రకటనలో చెప్పారు."రావు రమేష్ గారిని ఇప్పటి వరకు చాలా సినిమాలో వివిధ పాత్రలో చూసిన ప్రేక్షకులకి, ఈ సినిమాలో ఒక వినోదాత్మకమైన పాత్రలో ప్రేక్షకులు మెచ్చే విధంగా కనిపిస్తారు. అన్ని సినిమాల్లో అతని డైలాగులు ఎలా పాపులర్ అయ్యాయో, ఈ సినిమాలో కూడా అతని డైలాగ్స్ బాగా పాపులర్ అవుతాయని అనుకుంటున్నాను. ఇక చిత్రీకరణ పరంగా ఆయన మాకు ఎంతో సహాయం చేశారు. బిజీగా ఉన్నప్పటికీ, మా సినిమాకి ఎక్కువ డేట్స్ కేటాయించి సినిమా పూర్తి కావడానికి ఎంతో సపోర్ట్ చేశారు. ఈ సినిమాపై, అతను చేస్తున్న పాత్ర మీద ఆయనకు అంత నమ్మకం, ప్రేమ ఉన్నాయి. ఈ సినిమా పూర్తి వినోదాన్ని పండిస్తుంది, ప్రేక్షకులు చాలా బాగా ఎంజాయ్ చేస్తారు," అని చెప్పారు దర్శకుడు లక్ష్మణ్ కార్య.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559